ANDHRA BHOOMI Regd. No. H/SD-6.
SECUNDERABAD, ANDHRA PRADESH

Grams "BHOOMI"
Phone Editorial—72127
Office Three Lines—72126

ఉదయం

Largest Circulated Telugu Daily Published from the Capital

మంజూ, మోటార్లు పంపులు మరియు ఆయిల్ ఇంజన్‌లు
ఒక సంవత్సరము గ్యారంటీ
MANJU
ISI 15:325
Manju

ఫోన్ : 74504
గ్రామ్స్ : MELIND
మంజు ఎలక్ట్రికల్ ఇండస్ట్రీస్ ప్రై. లి.
2140, హిల్ స్ట్రీట్, సికిందరాబాద్-3

ఆంధ్రభూమి

ఎడిటర్ గోరా శాస్త్రి

ప్రింటెడ్ నైలాన్
అమెరికన్ జార్జెట్, సిల్క్ చీరెల్లో
ఆధునిక నమూనాలకు
విచ్చేయండి.
బూల్‌చంద్ అండ్ కంపెనీ
ఆబిడ్‌రోడ్, హైదరాబాద్ ఫోన్: 86288.
(Khan & Sons)

సంపుటి : 17 సంచిక 24 * సికిందరాబాద్ 25-10-1976 సోమవారం * 6 పేజీలు 25 పైసలు

రాజ్యాంగాన్ని ఏవిధంగానైనా పార్లమెంట్ సవరించవచ్చు

అవరోధాలు కల్పిస్తే సహించేదిలేదని ప్రధాని హెచ్చరిక

అజ్మీర్, అక్టోబర్ 25 (సమాచార్)

రాజ్యాంగాన్ని ఏ విధంగానైనా సవరించడానికి పార్లమెంటుకు పూర్తి హక్కు, అధికారం ఉన్నాయని, ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి నేడిక్కడ అన్నారు. పార్లమెంటు అంటే ప్రజావాణి అని, దానినికి ఎట్టి అవరోధాలు ఎదురైనా సహించేది లేదని ఆమె స్పష్టం చేసారు.

రాజ్యాంగాన్ని ఏ ఉద్దేశంతో రచించారో అది నెరవేరడం లేదని, అందుకు ఎదురవుతున్న ఆటంకాలను తొలగించటం అవసరమని. అజ్మీర్ నగర కాంగ్రెస్ ఏర్పాటుచేసిన బహిరంగసభలో ఉపన్యసిస్తూ శ్రీమతి గాంధీ అన్నారు.

రాజ్యాంగం అమలుకు వచ్చిన మరుసటి సంవత్సరమే దానిని సవరించవలసివచ్చిందని, భవిష్యత్తులో ఎట్టి సమస్యలు ఎదురవుతాయో తెలియదు గనుక ఇంకా ఎన్ని సార్లయినా సవరించవలసి రావచ్చునని నెహ్రూ ఆనాడే అన్నారనికూడా ప్రధాని చెప్పారు.

ప్రధాని తమ ప్రసంగంలో ప్రతి పక్షాలను తీవ్రంగా విమర్శించారు. వారికి ఆర్థికవిధానాల్లోగాని, విదేశాంగ విధానంలోగాని ఏకీభావం లేదని ఏదో ఒక వద్దతిలో తనను తొలగించి అధికారంలోకి రావడమే వారి పరమలక్ష్యమని ఆమె ఆరోపించారు. సంకీర్ణ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి దేశాన్నెలా శక్తివంతం చేయగలదని ఆమె ప్రశ్నించారు. ఏ విధానంలోను ఏకీభావం లేనివారు ప్రజల శ్రేయస్సు కొసం ఎట్లా పని చేయగలరని ఆమె అన్నారు.

మనం గైకొన్న దృఢమైన చర్యలను, సాధించిన అభివృద్ధిని సహింపలేకనే విదేశ పత్రికలు విమర్శలకు పాల్పడుతున్నాయని శ్రీమతి గాంధి అన్నారు.

కొన్ని పత్రికలు ఆవిధంగా విమర్శించినప్పటికీ ప్రపంచంలో భారత దేశంపట్ల అమితమైన గౌరవం కలదని ఆమె అన్నారు. మనం ప్రవ్యోల్బణాన్ని అరికట్టడం, ధరలనుఅదుపుచేయడం అపత్రికలకు కంటగింపుగా ఉందని, ఇట్టి విజయాలు మరెవరూ సాధించ లేదని ప్రధాని అంటూ ప్రతిపక్షాలను పొగడుతూ, వారికి సహాయపడుతున్న ఈ పత్రికలు కొన్ని అంతర్జాతీయసంస్థలు భారతదేశం కష్టాలలో ఉన్నప్పుడు ఎందుకు తోడ్పడలేదని ప్రశ్నించారు.

ప్రతిపక్షాలకు కొన్ని విదేశాల నుండి సహాయం అందుతున్నదని, ఎన్నికల సమయంలో కూడా వారు. ఇదే విధంగా సహాయంచేసే అవకాశం ఉందని ప్రధాని అన్నారు.

భారతదేశం నుండి పేరు ఊడులేని అనామకులువెళ్ళినా, వారికి విదేశీ పత్రికలలో పెద్దప్రచారం లభిస్తున్నదని, భారత దేశానికి సహాయపడవద్దని వారక్కడి ప్రభుత్వాలకు చెప్తున్నారని శ్రీమతి గాంధీ పేర్కొంటూ ఇదిమంచిపనేనా అని ప్రశ్నించారు.

అత్యవసర పరిస్థితి ప్రకటించిన తర్వాత దేశం చాలాఅభివృద్ధి సాధించిందని ప్రధాని అన్నారు.

గత ఎన్నికలలో ఘోరపరాజయం పాం

(మిగతా 2వ పేజీలో)

రాజ్యాంగ సవరణ వాయిదా వేయాలని ప్రముఖుల అభ్యర్థన

బొంబాయి, అక్టోబర్ 24 (సమాచార్)

రాజ్యాంగ సవరణల ఆమోదాన్ని వాయిదా వేయాలని నేడిక్కడ పలువురు ప్రముఖ న్యాయశాస్త్రవేత్తలు, విద్యావేత్తలు వివిధ పార్టీల నాయకులు సమావేశమై విరుదల చేసినప్రకటనలో కోరారు.

44వ రాజ్యాంగ సవరణబిల్లు పరిశీలనకై పార్లమెంటు సమావేశాలు రేపు ప్రారంభం కానున్న సందర్భంగా ఈప్రకటన విరుదలైంది.

ఈ ప్రకటన విరుదల చేసినవారు శ్రీయుతులు ఎమ్.సి. చాగ్లా. జె.సి. షా, వి. తార్కుండే, ప్రొఫెసర్ ఐ. పి. అదర్కర్, డాక్టర్ అలూదస్తూర్, ఎస్.ఎమ్. జోషి, ఎస్. జి. గోరే (సోషలిస్టు) ఉత్తమ రావ్‌పాటిల్ (జనసంఘ్) ప్రాణలాల్‌హోరా (సంస్థా కాంగ్రెస్) ఎన్. వై. కొల్హాటకర్ (మార్క్సిస్టు) పి. డి. పాటిల్ (పెజెంట్స్ వర్కర్స్‌పార్టీ) వై. బి. అంబేద్కర్ (రిపబ్లికన్) గోవిందరావు షిండే (సర్వోదయ) ఉన్నారు.

ఈ సవరణలను లోక్‌సభ ఎన్నికల వరకు వాయిదా వేయాలని వారు కోరారు.

శోకసంతువులపై పోలీసు కాల్పులు

జోహాన్స్‌బర్గ్, అక్టోబరు 24 (రాయిటర్)

ఒక యువతి మృతదేహం అంత్యక్రియల కోసం ఆ యువతి తల్లి ఇంటి ముందు చేరిన నల్లజాతివారిపై దక్షిణాఫ్రికా పోలీసులు కాల్పులు జరిపి ఒకరిని చంపివేసారు.మరొకరిని గాయపరచారు. 11గు మందిని అరెస్టు చేశారు.

ఈ ఘోరసంఘటన సోవెటో పట్టణం వద్ద జరిగింది.

నల్లజాతివారు రాళ్లు రువ్వగా పోలీసులు ఆత్మరక్షణ కోసం కాల్పులు జరిపారని పోలీసు దళాధికారి చెప్పారు. పోలీసులెవ్వరూ గాయపడలేదు. గత నాలుగు మాసాలుగా ఈ పట్టణంలో హింసాచర్యలు తీవ్రమైనాయి.

మృతురాలు ఘర్షణలలో మరణించినదో లేక మరే హింసాచర్యకు గురైనదో తెలియదని పోలీసు అధికారి అన్నారు.

ప్రపంచ శాంతిసాధనలో ఐక్యరాజ్య సమితి కృషికి భండారే ప్రశంస

(ఆంధ్రభూమి ప్రతినిధి)
హైదరాబాద్, అక్టోబరు 24

ప్రపంచ సమస్యలన్నింటినీ శాంతియుతమైన పద్ధతిలో పరిష్కరించు కోవాలనే ఆకాంక్షను వివిధ దేశాల ప్రజలలో పురికొల్పడానికి ఐక్యరాజ్యసమితి కృషి చాలా వరకు విజయవంతమైందని రాష్ట్రగవర్నర్ శ్రీ ఆర్.డి. భండారే నేడిక్కడ అన్నారు.

అంతర్జాతీయ సదస్సులు ప్రపంచప్రజల దృష్టిని అంతర్జాతీయ సమస్యలపై పుమళ్ళించడంలో కృతకృత్యమైనాయనికూడాఆయన అన్నారు.

ఐక్య విద్యాశాఖ సమితి హైదరాబాద్ ప్రాంతీయ కేంద్రం ఆధ్వర్యంలో మహబూబియా బాలికల జూనియర్ కాలేజీలో నేడు జరిగిన అంతర్జాతీయ వ్యవహారాల సదస్సులో రాష్ట్ర గవర్నర్ శ్రీ ఆర్. డి. భండారే ప్రసంగిస్తూ పై విషయాలు చెప్పారు.

నగరంలో వివిధ రంగాలలోని 70 మంది విదేశీయులు ఈసదస్సునకు హాజరైనారు.

జనాభా పెరుగుదల సమస్య, వాతావరణ కాలుష్యాలు, ఆరోగ్యం, నిరక్షరాస్యత, పేదరికం ఆహారలోపం వంటి తీవ్ర సమస్యలను ప్రపంచ దేశాలు ప్రస్తుతం ఎదుర్కొంటున్నాయనీ అన్ని దేశాలలోనూ ఉన్న ఈసమస్యలవల్ల వివిధ దేశాలు పరస్పరం ఒకరిపై ఒకరు ఆధారపడియుండక తప్పు తప్పనిసరి అనే విశ్వాసాన్ని కలుగజేస్తున్నాయనీ ఆయన అన్నారు.

ప్రజా జీవనాన్ని పెరుగుపరచడమనేది అన్ని దేశాలకూ ఉమ్మడిదాయకగా నేడు పరిగణించడం జరుగుతున్నదని ఆయన అన్నారు.

హైదరాబాద్ విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సెలర్ శ్రీ గురుబక్స్‌సింగ్ ఈ సదస్సునకు అధ్యక్షతవహించారు.

ప్రపంచంలో శాంతిసాధనకై నెలకొల్పబడిన ఐక్యరాజ్యసమితి నేడు మానవ జీవనానికి సంబంధించిన అన్ని విషయాలలోను సంస్థగా రూపొందిందనీ, ఈ సంస్థయే లేకున్నట్లయితే మరో ప్రపంచయుద్ధంద్వారా ప్రపంచంలో చాలా భాగం విధ్వంసం అయిపోయి ఉండేదనీ ఆయన అన్నారు.

తొలి మహిళా కమాండర్

న్యూఢిల్లీ, అక్టోబర్ 24

భారత నౌకాదళంలోని డాక్టర్ శ్రీమతి బర్జరాఘోష్‌కు కమాండర్ హోదా లభించింది.

భారత నౌకాదళంలోని మహిళకు కమాండర్ హోదా లభించడం ఇదే ప్రథమం.

భారత నౌకదళం అస్పత్రినౌక "అశ్విని"లో డాక్టర్ శ్రీమతి బర్జరాఘోష్ గత 16 సంవత్సరాలుగా శిశువైద్య నిపుణురాలుగా పనిచేస్తున్నారు.

టెంగ్ వ్యతిరేకపోరాటం కొనసాగుతుందని ప్రకటన

టోక్యో, అక్టోబర్ 24 (సమాచార్)

చైనా కమ్యూనిస్టు పార్టీ చేర్మనుగా హువా కువో ఫెంగ్ నియమితులయినట్లు నేడు పెకింగ్‌లో జరిగిన ర్యాలీలో ప్రకటించారు.

తియెన్-అన్-మెన్ చౌక్‌లో జరిగిన ఈ ర్యాలీలో నేడికక్కడ హువాకువో ఫెంగ్‌తో పాటు పార్టి ఉపాధ్యక్షుడు యేక్ చియెన్ యింగ్స్ ఉప-ప్రధాని లీ-సియెన్ నియిన్ పెకింగ్ మేయర్, పార్టీ పాలిటు బ్యూరో సభ్యుడు పూచే గదితరులు ఆసీనులయారు.

హువా అనుకూలురు దాదాపు పదిలక్షల మంది పాల్గొన్న ఈ ర్యాలీలో పూచేప్రసంగిస్తూ, మావో గత ఏప్రిల్ 30వ తేదీ నే హువాను తన వారసుడిగా సూచించారని. పార్టీ అధ్యక్షుడిగా, సైనిక వ్యవహారాల సంఘంఅధ్యక్షుడిగా ఆయనను పార్టీ కేంద్ర కమిటీ ఈనెల ఏడవతేదీనే నిర్ణయించిందని చెప్పారు. అయితే మావోసతి చియాంగ్ చింగ్, తదితర తీవ్రవాద నాయకుల దుశ్చర్యల కారణంగా ఈవిషయం ఇంతకాలం వెల్లడించ సాధ్యంకాలేదని. ఇప్పుడు వారి చర్యలను అణచివేసామని ఆయన అన్నారు

తనస్థానంలో హువా నియమితుడయితే తాను ప్రశాంతి చెందగలనని మావో స్వయంగా ఒక నోట్ వ్రాసినట్లు కూడా పూచే ఈ సందర్భంగా ప్రస్తావించారు.

మావో మరణించగానే, చైనా భవిష్యత్తు ఏమి కానున్నదని ప్రపంచం ఆందోళన చెందినదని. అది సరేతుకమైన ఆందోళనేనని ఆయన అంటూ, చియాంగ్ యింగ్‌పై వారు పలువురు నాయకులను పదగొట్టి అధికారం చేజిక్కించుకో జూసారని. వారితో పార్టీ జీవన్మరణ సమస్యగా పోరాడ

(మిగతా 2వ పేజీలో)

పార్లమెంట్ సమావేశాలకు 4 ప్రతిపక్షాల బహిష్కరణ

జలంధర్ అక్టోబర్ 24 (సమాచార్)

44 వ రాజ్యాంగ సవరణల పరిశీలనకై నేడు ప్రారంభమయే పార్లమెంటు సమావేశాలలో పాల్గొనరాదని జనసంఘ్, సోషలిస్టు భారతీయ లోక్‌దళ్, సంస్థా కాంగ్రెస్ నిర్ణయించాయి.

పార్లమెంటు సభ్యుడు, జనసంఘ్‌తాత్కాలిక ప్రధాన కార్యదర్శి శ్రీ ఓంప్రకాశ్ త్యాగి నేడిక్కడ పత్రికా ప్రకటనిచ్చిన సమావేశంలో ఈ విషయం ప్రకటించారు.

రాజ్యాంగ సవరణల పరిశీలనకు పార్లమెంటు సమావేశం కావడంపై శ్రీ త్యాగి వ్యాఖ్యానిస్తూ ప్రాథమిక హక్కుల సవరణ పార్లమెంటు పరిధిలోనిది కాదనీ, అందువల్ల రాజ్యాంగ సభను ఏర్పాటు చేయడం ఉచితమనీ అన్నారు.

క్రమశిక్షణ

అత్యవసర పరిస్థితివల్ల దేశంలో క్రమశిక్షణ ఏర్పడిందనీ. కొన్ని రంగాలలో మంచి అభివృద్ధిని సాధించడం జరిగిందని జనసంఘ్ తాత్కాలిక ప్రధాన కార్యదర్శి పార్లమెంటు సభ్యుడు శ్రీ ఓమ్ ప్రకాశ్ త్యాగి నేడిక్కడ ఒప్పుకున్నారు.

అయితే క్రమశిక్షణ ప్రజలలో సహజమైనదిగా ఉండాలేగాని పైఒత్తిడివల్ల సాధించిందిగా ఉండరాదని ఆయన అన్నారు.

ఒత్తిడివల్ల ఏర్పడే క్రమశిక్షణ ఎంతో కాలం ఉండదని ఆయన అన్నారు.

రోడ్డు ప్రమాదాలలో సౌదీలో 15వేల మంది మరణం

కలకత్తా, అక్టోబర్ 24

దేశంలో రోడ్డు ప్రమాదాలవల్ల సౌదీలో 15 వేల మంది మరణిస్తున్నారు. 48 కోట్ల రూపాయల ఆస్తి నష్టం జరుగుతున్నది.

రోడ్డు భద్రతా మహాసభ మూడు రోజుల సమావేశాల ముగింపు సందర్భంగా జారీ చేసిన పత్రికా ప్రకటనలో ఈ వివరాలు పొందుపరిచారు.

దేశంలోని వివిధ ప్రాంతాల నుండి 150 మంది ప్రతినిధులు ఈ సమావేశాలలో పాల్గొన్నారు.

వర్షాధార భూముల్లో గోధుమ అధిక దిగుబడికి పథకం

న్యూఢిల్లీ, అక్టోబర్ 24 (సమాచార్)

వర్షాధారంలో సాగుచేసే భూములలో వ్యవసాయ పద్ధతులను మెరుగుపరచడం ద్వారా వచ్చే రకీలో గోధుమ అధిక దిగుబడిని సాధించడానికి కేంద్ర వ్యవసాయ శాఖ ఒక బృహత్ కార్యక్రమం ప్రారంభించింది.

దేశంలో ప్రస్తుతం 180 లక్షలహెక్టార్ల భూమిలో గోధుమపండిస్తున్నారు.ఇందులో 40 శాతం వర్షాలమీద ఆధారపడి సాగయేదీ. అందున్న వ్యవసాయ పద్ధతులను మెరుగుపరచి అధికోత్పత్తి సాధించినట్లయితే ఆహార రంగంలో ఒక చిన్నపాటి విప్లవమే రాగలదని ఆశిస్తున్నారు.

ఈ పద్ధతులలో శిక్షణా కార్యక్రమం కూడా ఒకటి.

జైలులో దీపావళి

(ఆంధ్రభూమి విలేకరి)
విశాఖపట్నం, అక్టోబర్ 24

చీకట్లను పారద్రోలే వెలుగు పండుగ దీపావళి బయటి ప్రపంచం ఈ పండుగను ఆనందోత్సాహాలతో జేసుకోవడం సాధారణమే. అయితే ఖైదీలు ఈ ఆనందంతోపాటు పంచుకోవడం విశేషం.

విశాఖపట్టణం సెంట్రల్ జైలులో శుక్రవారంనాడు దీపావళి పండుగ ఘనంగా జరిగింది. కొవ్వొత్తులు వెలిగాయి. ఖైదీలంతా ఉత్సాహంగా సరకానురుని దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. జాతీయ సేవా కార్యక్రమాలలో పాల్గొనడానికి స్వచ్ఛందంగా రక్తదానం చేయడానికి ఖైదీలు ప్రతిజ్ఞచేశారు. ఆంధ్ర విశ్వవిద్యాలయం విద్యార్థి శ్రీ గోపాలకృష్ణ ధ్వన్యనుకరణ కార్యక్రమం కూడా ఈ సందర్భంలో జరిగింది.

27న దిగువ సీలేరు ప్రాజెక్టు ప్రారంభం

హైదరాబాద్, అక్టోబర్ 24

దిగువసీలేరు జలవిద్యుత్ పథకానికి ఈ నెల 27వ తేదీ ఉదయం పదకొండు గంటలకు ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు ప్రారంభోత్సవం చేస్తారు.

ఉద్దండపురం చేతి కర్రలు

విజయవాడ, అక్టోబర్ 24 (సమాచార్)

గ్రామాలకువెళ్లిచూస్తే రైతుకు,పూస్వామికి, పిల్లలకు, వృద్ధులకు, చివరకు ఇంటిలోని ఆడవారికికూడా ఎందుకో ఒకందుకు చేతికర్ర అవసరమవుతూనే ఉంటుంది. చేతికర్రగా వెదురు కర్రకన్న ఉత్తమమైంది లేదని తెలిసిందే.

కాని అడవిలో వంకర టింకర "ఓ" అన్నట్లుగా పెరిగే ఈ కర్రలు నిటారుగా, చేతికి అనువైన రూపు సంతరించుకొనేది విశాఖపట్నం జిల్లాలోని ఉద్దండపురం అనే మారుమూల గ్రామంలో అన్న విషయం చాలామందికి తెలియదు.

ఉద్దండపురంలో పదేళ్ళదాటిన పిల్లలుండి వెదురు కర్రలతయారీ పనులుచేస్తూ కనిపిస్తారు. అక్కడ పెద్దవైజా పూరిళ్ళలో "దోలగాడి" అనే గొట్టాలుంటాయి. వాటికి మూడేసి, నాలుగేసి రంధ్రాలుంటాయి. వెదురు కర్రలను మొదట కుఠారంచేసి కుమ్మలో సగంవరకు పెట్టి అవసరమైనంత వరకు వేడిచేస్తారు. వేడికాగానే వాటిని 'దోలగాడి' దగ్గర కూర్చున్న పెద్దవాళ్ళ చేతికిస్తారు. వాళ్ళు ఆ కర్రలను 'దోలగాడి'లో పెట్టి వంకరలన్ని తీస్తారు. కర్రను తర్వాత రెండో ప్రక్క వేడిచేసి అటువైపుకూడా వంకరలు తీస్తారు అవెనుక కణువుల దగ్గరఉండే ముదులు చెక్కివేసి. అముదం రాస్తారు.

ఇట్లా గంటకు 25 కర్రలచొప్పున ఒక చిన్నకుటుంబం రోజుకు 200 కర్రలను తేలికగా తయారు చేయగలుగుతుంది.

ఉద్దండపురంలో సుమారు 50 కుటుంబాలు తమనిపై ఆధారపడి జీవిస్తున్నాయి. వారు నలుగురైదుగురు చొప్పున కలసి. ఒక్కొక్కబృందంవారుశ్రీకాకుళం జిల్లాలోని సోంపేట తాలూకా అడవుల నుండి దారకొండ నుండి కర్రలు నాలుగువేలరూపాయలకు లారీచొప్పున కొనుగోలు చేస్తారు. వాటిపై రెండువేలదాకా లాభం వచ్చినప్పటికీ, మొదట పెట్టుబడికి అప్పిచ్చిన వడ్డీ వ్యాపారులకే అందులో ఎక్కువ మొత్తం పోతుంది. అందువల్ల వారు ఎంత కష్టపడినా పేదలుగానే ఉండిపోతున్నారు.

ఈ కుటుంబాలు వెదురు కర్రలను తుప్పటి కర్ర, ములకల కర్ర, నల్లకర్ర పేరుతో రకరకాలుగా తయారు చేస్తారు. కర్రనుబట్టి పావలా నుండి మూడు రూపాయలదాకా ఖరీదుకు అమ్ముతుంటారు, వాటిని విశాఖపట్నం, పశ్చిమ గోదావరి, తూర్పు గోదావరి జిల్లాలలో మార్కెటు చేస్తారు. కాని విజయవాడ మొదలైన పట్టణాలనుండి వచ్చి కర్రలు బోతున కొనుగోలుచేసే వర్తకులు, తర్వాత వాటికి మెరుగులుదిద్ది వివరీతమైన లాభాలు గడిస్తుంటారు.

వారికొక సహకార సంఘం ఏర్పాటు చేసి 20 అంశాల పథకంక్రింద సహాయం అందజేయడానికి ప్రస్తుతం పరిశ్రమలశాఖ సహకారశాఖ ప్రయత్నిస్తున్నాయి.

వానావతి ఆసుపత్రిలో అమ్‌జద్‌ఖాన్‌కు చికిత్స

బొంబాయి, అక్టోబర్ 24

సుప్రసిద్ధ సినిమా నటుడు అమ్‌జద్‌ఖాన్ ఆరోగ్యం మెరుగుగానే ఉన్నదనీ ఆయన కోలుకుంటున్నారనీ వానావతి ఆసుపత్రి రిజిస్ట్రార్ డాక్టర్ సేథ్ చెప్పారు.

గోవానుండి ప్రత్యేక విమానంలో నిన్న బొంబాయి తీసుకువచ్చిన అమ్‌జద్‌ఖాన్‌ను చికిత్సకై వానావతి ఆసుపత్రిలో చేర్చారు.

సిక్కిమ్ చోగ్యాల్ ఆరోగ్యం

కలకత్తా, అక్టోబర్ 24

కలకత్తా ఆసుపత్రిలో చికిత్సకై చేర్చిన సిక్కిమ్ మాజీ చోగ్యాల్ పాల్డెన్ తోండుప్ నామ్‌గ్యాల్‌కు ప్రమాద పరిస్థితి తప్పినదని ఆయన కోలుకుంటున్నారనీ సిక్కిమ్ ప్రభుత్వ వైద్య సహాయాధికారి కర్నల్ జె. కె. తల్వార్ నేడు ప్రకటించారు.

చోగ్యాల్‌కు పూర్తిగా స్పృహ వచ్చిందనీ ఆహారం తీసుకుంటున్నారనీ ఆయన చెప్పారు.

వాతావరణం

హైదరాబాద్, అక్టోబర్ 24

నగరంలో నేడు రికార్డయిన గరిష్ఠ ఉష్ణోగ్రత 34 డిగ్రీల సెంటిగ్రేడ్, కనిష్ఠ ఉష్ణోగ్రత 23 డిగ్రీల సెంటిగ్రేడ్ గాలిలో తేమ 51 శాతం.

రేపు ఆకాశం పాక్షికంగా మేఘావృతమై ఉంటుంది. ఉష్ణోగ్రతలో మార్పుఉండదు.

నెల్లూరు జిల్లాలో రెండు కోట్లకు పైగా నష్టం

నెల్లూరు, అక్టోబర్ 24 (సమాచార్)

నెల్లూరు జిల్లాలో భారీవర్షాలవల్ల కలిగిన నష్టం రెండుకోట్ల రూపాయలదాకా ఉంటుందని ఇప్పటికి అంచనా వేసినట్లు జిల్లా, కలెక్టర్ గతరాత్రి ఇక్కడ విలేకరులకు తెలియజేసారు.

ఒక్క సూళ్ళూరుపేట తాలూకాలోనేకోటి మువ్వయి లక్షల రూపాయలదాకా నష్టం వాటిల్లిందని ఆయన అన్నారు.

పోలే, తుఫాను వలితంగా సూళ్ళూరుపేటలో అయిదుగురు, నెల్లూరు, గూడూరు తాలూకాలలో ఒక్కొక్కరు చొప్పున మరణించినట్లు ఇప్పటివరకు ఖచ్చితమైన సమాచారం అందింది.

18 వేల ఎకరాల మాగాణి భూములు నీటమునిగాయని, ఇందులో ఎనిమిది వేల ఎకరాలలో తిరిగి నాట్లు అవసరమని కలెక్టర్ చెప్పారు. వర్షాల వల్ల 1278 ఇళ్ళు దెబ్బతిన్నాయి. పబ్లిక్ వర్క్స్‌శాఖ. జిల్లా పరిషత్తుల ఆధ్వర్యంలో గల 240 చెరువులకు గండ్లు పడ్డాయి.

సూళ్ళూరుపేట తాలూకాలో పడిగ్రామాలు గూడూరు తాలూకాలో ఐదు గ్రామాలు ఇప్పటికీ జలమయమై ఉన్నాయి.

అంటు వ్యాధులు రాకుండా ముందు జాగ్రత్త కోసం వైద్యులు వ్యాధి నిరోధక చర్యలు తీసుకొంటున్నారు. ఇప్పటికి ఏడు వేల మందికి టీకాలు వేసారు.

సూళ్ళూరు పేటలోని భారతీయ ఆహార సంస్థ గిడ్డంగులలోగల బియ్యం, వంటదార నిల్వలకు నష్టం వాటిల్లింది. ప్రయివేటు గిడ్డంగులలో పెద్ద మొత్తంలో గల ఎరువుల నిల్వలు కొట్టుకు పోయాయి.

వర్షాల తాకిడికి గురైన ప్రాంతాలలో పంటలు పూర్తిగా పోకుండా కాపాడటానికి ఇంజనీర్లు తగు చర్య తీసుకోగలరని. ఆ సమయంలో అక్కడేగల చిన్న తరహా సిటి పారుదల మంత్రి శ్రీ వెంకటరెడ్డి ఆశాభావం వెలిబుచ్చారు. తుఫాను దాధితుల సహాయార్థం విరాళాలు ఇవ్వవలసిందిగా ఆయన ప్రజలను కోరారు.

రాజ్యాంగాన్ని సవరించే అధికారం పార్లమెంటుకు కలదని రాష్ట్ర న్యాయవాదుల మహాసభ తీర్మానం

హైదరాబాద్, అక్టోబరు 24 (సమాచార్)

న్యాయవాదులు, న్యాయసహాయ జాతీయ ఫోరమ్ రాష్ట్రశాఖ ఆధ్వర్యంలో గత రెండు రోజులుగా ఇక్కడ జరుగుతున్న న్యాయవాదుల మహాసభ 44వ రాజ్యాంగ సవరణ బిల్లును సమర్థించింది.

రాజ్యాంగంలో మార్పులు చేయడానికి పార్లమెంటునకు పూర్తి అధికారం ఉన్నదృష్ట్యా రాజ్యాంగసభ ఏర్పాటు అవసరం లేదని ఈమహాసభ భావిస్తున్నది.

ప్రజల దేశపరిస్థితుల దృష్ట్యా జాతీయ ఫోరమ్ రాష్ట్రశాఖ ఆధ్వర్యంలో గత రెండు రోజులుగా ఇక్కడ జరుగుతున్న న్యాయవాదుల మహాసభ 44వ రాజ్యాంగ సవరణ బిల్లును సమర్థించింది.

రాజ్యాంగంలో మార్పులు చేయడానికి పార్లమెంటునకు పూర్తి అధికారం ఉన్నదృష్ట్యా రాజ్యాంగసభ ఏర్పాటు అవసరం లేదని ఈమహాసభ భావిస్తున్నది.

ప్రజల దేశపరిస్థితుల దృష్ట్యా జాతీయ ఒక కార్యాచరణ ప్రణాళికపెట్టాలనీ ఈ సమావేశం సూచించింది.

స్వరణ్‌సింగ్ కమిటీ సభ్యుడు, పార్లమెంటు సభ్యుడు శ్రీ గోస్వామి అంతకు ముందు ఈ సభలో ప్రసంగిస్తూ రాజ్యాంగ సవరణలు రాజ్యాంగ మౌలికసూత్రాలకు భంగకరమన్న వాదాన్ని ఖండించారు.

రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు ఈసభల సందర్భంగా ప్రచురించిన ఒక సావెనీర్‌ను వెలువరిస్తూ 44వ రాజ్యాంగ సవరణను ఆమోదించే అధికారం పార్లమెంటుకు పూర్తిగా ఉన్నదని అన్నారు.

రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి శ్రీ లక్ష్మయ్య ఈసభలో ప్రసంగిస్తూ సమాజములో వ్యత్యాసాల కారణంగా ఏర్పడిన అన్యాయంవల్లనే విప్లవాలు బయలుదేరాయని అన్నారు. రాజ్యాంగమనేది ప్రజల కోసంగాని, ప్రజలు రాజ్యాంగం కోసం కాదని ఆయన అన్నారు.

శ్రీ ఎమ్. నారాయణరెడ్డి ఈ సభలో ప్రసంగిస్తూ కొత్త రాజ్యాంగ నిర్మాణం జరగడం లేదు కాబట్టి రాజ్యాంగ సభను ఏర్పాటు చేయాల్సిన అవసరం లేదని అన్నారు.

పాయింట్
రష్యా ప్రయాణం!

పాయింట్ మొదటి ఎగుమతి ఆర్డర్ — 300 టన్నులు డిటర్జెంట్ పౌడర్ పంపాము. ఎప్రిలు నుంచి 5 లక్షల పాకెట్లు రష్యన్ కుటుంబాలకు అమ్ముడయ్యాయి. రష్యనులు పాయింట్‌నే ఎందుకు ఎంచుకున్నారా? మీరే ఆలోచించి ఒక అభిప్రాయానికి రావాలని మా అభిమతం.
వెలను పరిశీలించండి.
గుణమును పరీక్షించండి.

పాయింట్ పౌడర్ కిలోలు	750 గ్రా. రూ 3.70	550 గ్రా. రూ 2.66	200 గ్రా. రూ 1.00
(పాత పద్ధతుల ప్రకారం)			

మీ అంతట మీరే తెలుసుకోండి.
గవర్నమెంట్ సోప్ ఫ్యాక్టరీ, సింగరేణి వారి నూతనమైన ఉత్పాదన
మార్కెటింగ్ చేయువారు: మైసూర్ సేల్స్ ఇంటర్నేషనల్ లిమిటెడ్, బెంగుళూరు.
MCA-PD-53 Tel

అధికాహారోత్పత్తికి మెట్ట పంటల అభివృద్ధి

న్యూఢిల్లీ, అక్టోబర్ 24 (సమాచార్)

అధికారాలుబడిన చేగోదుమ వంగడాల ద్వారా స్వాములు విప్లవాన్ని సాధించడంలో కృతకృత్యులైన భారతీయ వ్యవసాయ శాస్త్రజ్ఞులు వ్యవసాయ ఉత్పత్తులలో విశేషమైన అభివృద్ధిని సాధించడానికి తగిన యత్నాలు చేస్తున్నారు.

వ్యవసాయ ఉత్పత్తిని ప్రస్తుత స్థాయి కంటేతగ్గకుండా చేయడమే కాక వర్షాధార మైనమెట్ట పొలాల్లో ఉత్పత్తి పెరుగుదలకు అవకాశాలను కనుగొనడానికి శాస్త్రజ్ఞులు ఇప్పుడు ప్రయత్నిస్తున్నారు.

దేశంలో సాగుఅవుతున్న భూమిలో మూడువంతులు వర్షాధారపు మెట్టపొలాలే కావడంవల్ల ఈ పొలాల్లో పంటల అభివృద్ధికై వారిస్థాయి కృషి చేస్తున్నారు.

ఇటీవల హైదరాబాద్ నందు స్థాపించిన ఎత్తైన పరిశోధనల వ్యయానికి మెట్టప్రదేశ వ్యవసాయ పరిశోధన ప్రాజెక్టు డైరెక్టరు డాక్టర్ శ్రీ సి.హెచ్. కృష్ణమూర్తి ప్రాజెక్టు సమన్వయ అధికారి డాక్టర్ ఎస్. ఎల్. చౌదరి, జాన్న అభివృద్ధి ప్రాజెక్టు అధికారి డాక్టర్ ఎస్. గంగాప్రసాద్, ఇతర శాస్త్రజ్ఞులు ఈ విషయాలను వివరించారు.

ప్రస్తుత ఖరీఫ్‌పంట కాలంలో అధిక రాలుబడి జొన్నసాగులో సాధించిన విశేషమైన అభివృద్ధిని పత్రికా ప్రతినిధులకు వివరించారు.

ఈ సారి మామూలుకన్న ముందుగానే వర్షాలు ముగినిపోయిన ఈ అక్షరాలుబడి జొన్నపంట మహారాష్ట్రలోనూ ఇతర దక్షిణ ప్రాంతాలలో విశేషమైన పరిణామాలను ఇచ్చిందనీ, మరోపంట జొన్న సాగుచేసి ఉండిన పక్షంలో ప్రస్తుత పరిస్థితిలో పంట పూర్తిగా పాడయిపోయి ఉండేదనీ వారన్నారు.

అధిక రాలుబడి పంట ఒకనెల ముందుగానే పొట్టపోసుకొనడంవల్ల ప్రస్తుతం వర్షాభావం ఏర్పడిన పరిస్థితిలో నష్టపడలేదనీ మహారాష్ట్రలో ఖరీఫ్ పంట కాలంలోని జొన్నసాగులో 50 శాతం అధిక రాలుబడి జొన్నసాగు చేయడం జరిగిన దృష్ట్యా జొన్నపంట బాలసంతృప్తికరంగానే ఉన్నదనీ వారన్నారు.

మామూలుగాకాక జొన్న పంటలు ఈ వర్షాభావంవల్ల పూర్తిగా దెబ్బతిన్నాయని కూడా వారు చెప్పారు.

మామూలు జొన్న విత్తనాల సాగువల్ల సంతృప్తికర నష్టం అధిక రాలుబడి విత్తనాల సాగుద్వారా పూరుతుందని వారు అన్నారు.

29న విశాఖలో జాషువా జయంతి ఉత్సవం

విశాఖపట్టణం, అక్టోబర్ 24

ఆంధ్రమహిళావిద్యాలయం అసెంబ్లీ హాల్‌లో ఈనెల 29వతేదీన నవయుగ కవి చక్రవర్తి గుర్రం జాషువా 82వ జయంతి ఉత్సవం జరుగుతుంది. వైస్‌ఛాన్సలర్ శ్రీ ఎం.ఆర్. అప్పారావు ఈ కార్యక్రమానికి అధ్యక్షతవహిస్తారు. శ్రీ బోయిపిమన్న కళాప్రపూర్ణ జ్ఞానాంకకవి శ్రీమతి హేమలతాలవణం, శాసనసభ మాజీ సభ్యులు శ్రీ ఎం. రాజేశ్వరరావు, శ్రీ బి.వి.ఎస్. పాత్రుడు, రెవరెండ్ దక్షిణ్ రూపన్, ప్రొఫెసర్ శ్రీ టి. వేణుగోపాలరావు శ్రీ బి. స్వామి. శ్రీ కె. వెంకటేశ్వర్లు, శ్రీ ఎస్.పి. జోగారావు శ్రీ ఎ. శ్రీ రామదాస్, డాక్టర్ కొలకలూరి ఈనాక్ ప్రభృతులు పాల్గొంటారు. శ్రీ ఎస్. సుదర్శనం స్వాగతోపన్యాసం చేస్తారు.

మలేరియానిర్మూలన కార్యక్రమాలఅమలు సమీక్షకు కమిటీలు

న్యూఢిల్లీ, అక్టోబర్ 24

వివిధ రాష్ట్రాలలో మలేరియాను నిర్మూలించడానికి జరుపుతున్న కార్యక్రమాల అమలు పరిశీలించి, అవసరమైన సహాయం చేయడానికి కేంద్ర ప్రభుత్వం అయిదు బృందాలను నియమించింది. ఒక్కొక్క బృందంలో ఒక మలేరియా నిపుణుడు, రక్షణ శాఖకు చెందిన ఒక ఉన్నతాధికారి ఉంటారు. ఈ బృందాలు అయా రాష్ట్ర ప్రభుత్వ వైద్య, ఆరోగ్యశాఖ డైరెక్టర్ల ఆధ్వర్యంలో పనిచేస్తాయి. ఈనెల 18 వ తేదీ నుంచి ఈ బృందాలు రాష్ట్రాలలో పర్యటించడం ప్రారంభించాయి.

గుజరాత్, గోవాలలో రాష్ట్ర గవర్నర్ల పర్యటన

(ఆంధ్రభూమి విలేకరి)

నిజామాబాద్, అక్టోబర్ 24

రాష్ట్ర గవర్నర్ల సంస్థ డైరక్టర్ శాసన సమ్యులు డాక్టర్ వి. చక్రధరరావు మరి ఐదుగురు డైరక్టర్లలో కలిసి ఇటీవల రాజస్థాన్ గుజరాత్ రాష్ట్రాలలోను కేంద్ర పాలిత ప్రాంతమయిన గోవాలోను పర్యటించారు.

జయపూర్‌లోని గ్రానైట్ గనులు, కెరాటి పట్టగల హిందుస్థాన్ రాగి గనులు, గోవా పట్టగల పారి ఇనుము ప్రాజెక్టు కడపాని గనులు, అజామాత్ పట్టి మెటల్ ప్రాజెక్టులను ఈ బృందం సందర్శించింది. ఈ పర్యటనలో తాము పరిశీలించిన వివిధ అంశాలపై రాష్ట్ర గవర్నర్ల సంస్థకు త్వరలోనే ఒక సమగ్ర నివేదిక సమర్పిస్తామని శ్రీ చక్రధరరావు చెప్పారు.

బోధన్‌లో కుటుంబ నియంత్రణ ఊరేగింపు

(ఆంధ్రభూమి విలేకరి)

నిజామాబాద్, అక్టోబర్ 24

కుటుంబనియంత్రణ పథకం ప్రయోజనాలను ప్రజలకు వివరించడానికి ఇటీవల బోధన్‌లో ఒక ఊరేగింపు జరిగింది. సబ్‌కలెక్టర్ శ్రీ పి.కె. దస్తోగి ఆధ్వర్యంలో జరిగిన ఈ ఊరేగింపులో విద్యార్థులు, ప్రభుత్వోద్యోగులు, నిజాం చక్కెరఫ్యాక్టరీ ఉద్యోగులు, వివాదాలు రాసిన అట్టలు పట్టుకొని ఎంతోఉత్సాహంతో పాల్గొన్నారు.

ఊరేగింపు అనంతరం బస్టాండు వద్ద బహిరంగసభ జరిగింది. శ్రీ దస్తోగి అధ్యక్షత జరిగిన ఈ సభలో శాసన సభ్యులు శ్రీ ఎం. శ్రీనివాసరావు, కార్మిక నాయకులు శ్రీ మహమ్మద్ ఇస్తీకుద్దీన్, యువజన కాంగ్రెస్ నాయకులు శ్రీ గంగాధర్, శ్రీయతులు విఠల్‌రావు, రాజశేఖరం, అస్తాన పెంటయ్య ప్రభృతులు ప్రసంగించారు.

1, 12, 898 మంది స్వాతంత్ర్య యోధులకు పెన్షన్ మంజూరు

న్యూఢిల్లీ, అక్టోబర్ 24

1972 వ సంవత్సరంలో ప్రారంభించిన స్వాతంత్ర్య సమరయోధులకు పెన్షను పథకం క్రింద క్రిందటి నెలాఖరువరకూ మొత్తం 1,12,898 స్వాతంత్ర్యయోధులకు పెన్షన్ మంజూరు చేశారు. ఈ పథకం క్రింద ఇంతవరకూ 2, 41, 826 మంది పేరు దరఖాస్తులు వచ్చాయి. ఈమొత్తంలో 2,41,089 కేసులు పరిష్కృతం అయ్యాయి మొత్తం 84,429 మంది దరఖాస్తులను తిరస్కరించారు. 743 కేసులు ఆమోదింపకుండా మిగిలాయి.

భీమ్‌గల్ సమితిలో పన్నుకారు రైతులకు ఎరువుల పంపిణీ

(ఆంధ్రభూమి విలేకరి)

నిజామాబాద్, అక్టోబర్ 24

భీమ్‌గల్ సమితిలోని పెద్దాపూర్ తులాలు ఇతర వెనుకబడిన వర్గాల పన్నుకారు రైతులకు ఖరీఫ్ పంటకాలంలో మొత్తం 6,78,400 యూరియాఉపయోగపడే ఎరువులు, విత్తనాలు, క్రిమి సంహారక ఔషధాల పంపిణీ చేసినట్టు బ్లాక్ డెవలప్‌మెంట్ అధికారి శ్రీ నయీజ్ అహమద్ మొహియుద్దీన్ తెలియజేశారు.

వ్యవసాయాధారిత సహాయంలో 60 వరి ప్రదర్శన క్షేత్రాలు, 45 మినికిట్ ప్రదర్శన క్షేత్రాలు నిర్వహించినట్టు ఆయన వెల్లడించారు. 5,817 హెక్టార్ల భూమిలో పిఎ, మొక్కజొన్న, అధిక దిగుబడినిచ్చే జొన్న హైబ్రిడ్‌లను వేయడం జరిగిందని ఆయన వివరించారు. ఆర్థిక కార్యక్రమం క్రింద 4,95,000 రూపాయల మేరకు వివిధ పథకాలను అమలుచేసినట్టు ఆయన తెలియజేశారు.

ప్రత్యక్ష పన్నుల వసూళ్ళు 20 శాతం పెరుగుదల

న్యూఢిల్లీ, అక్టోబరు 24

ప్రత్యక్ష పన్నుల వసూళ్ళు సమీక్ష విషయంలో ఈనెలాది ఏప్రిల్ నుంచి సెప్టెంబరు మాసంవరకూ గత ఏడాది ఇదేకాలంతో పోల్చిచూచినట్లయితే సుమారు 20 శాతం పెరుగుదల ఉంది. ఈవసూళ్ల పెరుగుదల రూ. 137 కోట్ల 27 లక్షలు. ఈసంవత్సరం సెప్టెంబరు నెలాఖరువరకూ రూ. 825 కోట్ల 66 లక్షల మొత్తం ప్రత్యక్ష పన్నులు వసూలుకాగా, గత సంవత్సరం ఈ అదే నెలల్లో రూ. 688 కోట్ల 39 లక్షల మొత్తం మాత్రమే వసూలయింది.

స్వాతంత్ర్య ఒప్పందం కుదిరేదాకా రొడీషియాలో పోరాటంకొనసాగింపు

జెనీవా, అక్టోబర్ 24 (ఎ.ఎఫ్.పి.)

రొడీషియాకు స్వాతంత్రం ప్రదానం సమిత్తం జెనీవా సమావేశంలో ఒక ఒప్పందం కుదిరేదాకా సాయుధ పోరాటం కొనసాగుతుందని ఆఫ్రికన్ నాయకులు నేడిక్కడ ప్రకటించారు.

జింబాబ్వే ప్రజా సంస్థ (జపూ) నాయకుడు జోషువా ఎన్‌కుమా నేడు ఇక్కడికి రాగానే మాట్లాడుతూ, రొడీషియాలో గెరిల్లా పోరాటం ప్రారంభం కావడానికి మూల కారణమేదో అట్టి సమస్య నిర్మూలంకావాలని, అంతవరకు పోరాటం ఆగదని, ఇంకా తీవ్రతరంకూడా అవుతుందని హెచ్చరించారు.

జనాభాక్రమానికి శాంతియుత పరిష్కారం కోసం రాలేదని, నల్లవారికి అధికృతఉండే విధంగా జాత్యాధిక ప్రభుత్వం ఏర్పాటుకు వీలు కల్పించే రాజ్యాంగ రచన ఈ సమావేశంలో జరగాలని ఎన్‌కుమా స్పష్టం చేశారు.

జింబాబ్వే ఆఫ్రికన్ జాతీయ సంస్థ (జపూ) నాయకుడు, జింబాబ్వే గెరిల్లాలలో ప్రధాన వర్గానికి రాజకీయ వ్యవహారాల ప్రతినిధి అయిన రాబర్ట్ యుగాబీ కూడా ఇదేవిధంగా అన్నారు.

పంచాంగం

సోమవారం, అక్టోబర్ 25

సృష్టిశ్రీ చాంద్రమాన సంవత్సరం శార్వరి కార్తీకమాస తదియ రాత్రి గం.11-56 నిం॥ వరకు తదుపరి చవితి. అనూరాధ రాత్రి గం. 2-45 నిం॥ వరకు తర్వాత జ్యేష్ఠ నక్షత్రం ఉదయం గం॥ 7-51 నిం॥ సుంది గం॥ 10-18 నిం॥ వరకు.

దిన మంతయు సర్వసాధారణముగా శుభము.

ఉదయము కొత్తవ్యాపారములు ప్రారంభములకు ఉద్యోగ ప్రయత్నములకూ శుభము.

మధ్యాహ్న, సాయం సమయములు క్రీడారంగ సంబంధవిషయాలకూబహిరంగ సభలకూ శుభము.

వ్యాపారరంగం:- పెండి,బంగారములు, స్టాకులు, షేర్లు యదాతథముగా నుండును. నూనెలు నూనెగింజలు, ప్రత్తి, జనపనార ధర హెచ్చును.

ప్రతిపక్షాలపట్ల అప్రమత్తంగా ఉండాలని ప్రధాని హెచ్చరిక

(1వ పేజీ తరువాయి)

దేశప్రతిపక్షాలు విచ్ఛిన్నకర దోరణులకు పాల్పడుతున్నాయని అందువల్ల వారికికలిగే లాభంకూడా ఏమీలేదని ఆమె అన్నారు.

ఐకమత్యం, కష్టించి పని చేయడం వల్లనే అభివృద్ధి సాధింతగలమని ప్రధాని హితవు చెప్పారు.

ఇప్పుడు జనసంఘ్ పార్టీలో ఉన్నవారు స్వాతంత్ర్య పోరాటకాలంలో బ్రిటిష్‌వారికి మద్దతుగా పనిచేసారని, స్వతంత్రపార్టీ వారు కూడా అంతేనని ఆమె అన్నారు.

ఒకటి తర్వాత ఒకటిగా సమస్యలను పరిష్కరించుకొంటూ వస్తున్నామని ఇంకా కొన్ని సమస్యలు ఉన్నప్పటికీ పేదల పరిస్థితి స్వాతంత్ర్యానికి ముందు ఉన్నంత దీనస్థితిలో లేదని ఆమె అన్నారు.

వ్యవస్థ ఏదైనా క్రమంతప్పనిదే ప్రగతి అసాధ్యమని శ్రీమతిగాంధీ స్పష్టం చేశారు మనం శక్తివంతులం కావాలనుకోవడంలో ఉద్దేశం ఇతరులపై దాడిజరపడం కాదని, అయితే ఇతరులు మనపై ఒత్తిడిచేసే అవకాశంకూడా ఉండరాదని అన్నారు.

అంతకుముందు రాజస్థాన్ ముఖ్యమంత్రి శ్రీ హరిదేవ్ జోషి మాట్లాడుతూ దేశంలో పేదలకు పంచిన మొత్తం భూములలో 33 శాతం రాజస్థాన్‌లోనే పంచినట్లు చెప్పారు. కుటుంబ నియంత్రణ లక్ష్యాన్ని రాష్ట్రం ఇప్పటికే అధిగమించిందని ఆయన అన్నారు.

నేటి ఉదయం ఢిల్లీనుండి హెలికాప్టర్‌లో వచ్చినప్పుడు ఆమెకు ముఖ్యమంత్రి ప్రభృతులు ఘనస్వాగతం చెప్పారు.

మార్గమధ్యంలో ప్రధాని ఖ్వాజా మొయినుద్దీన్ చిష్తీదర్గాను సందర్శించారు. అక్కడ నిమిషం పట్టాలవల్ల చెప్పిన జలాశయం మరమ్మత్తుకోసం లోగడ ఆమె ప్రధాని సహాయనిధినుండి లక్ష రూపాయలు కేటాయించారు.

బహిరంగసభ తర్వాత మేయో కాలేజీ శతాబ్ద్యుత్సవ సభలో ప్రసంగిస్తూ దీర్ఘకాల ముఖ్యంకాదని, జీవితంలో ఉపయోగానికి పనికి వచ్చే విజ్ఞానం ఏమి నేర్చుకొంటున్నారన్నది ప్రధానమని శ్రీమతి గాంధీ అన్నారు.

కోట సంస్థానపు మాజీ పాలకుడు, కాలేజీ పాలక మండలి అధ్యక్షుడు శ్రీ దీప్ సింగ్, ప్రధానికి సెన్సుస్టాండును బహూకరించారు.

ఢిల్లీచేరిక

న్యూఢిల్లీ; ఒక రోజు పాటు అజ్మీర్ సందర్శన అనంతరం, ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ నేటి సాయంత్రం ఇక్కడికి చేరుకున్నారు.

టెంగ్‌పై పోరాటం

(1వ పేజీ తరువాయి)

వలసి వచ్చిందని వివరించారు.

ఆ నలుగురు హిట్స్సిఖంచెని నిజానికి పార్టీకి, మావో విధానాలకు వ్యతిరేకులని, కుట్రదారులు, దేశద్రోహులు, రివిజనిస్టులు బూర్జువా ప్రతినిధులని ఆయన విమర్శించారు.

మాజీప్రధాని టెంగ్ సియావో పెంగ్‌పై పోరాటం కొనసాగించాలనికూడా హూకో ఈ సందర్భంగా ప్రజలకు విజ్ఞప్తిచేశారు.

హువా నియామకం, చియాంగ్ వర్గం అణచివేతపట్ల హర్షం ప్రకటిస్తూ దేశవ్యాప్తంగా మూరుగోలలపాటు జరిగిన రాజకీయోత్సవాల సమ్మేళనం నేటి ర్యాలీజరిగింది

ర్యాలీలో హువా పోస్టర్లనేగాక మావో ప్రాసినట్లు పేర్కొన్న నోట్‌ను ఎత్తుగడ, ఏ రూపంలో, ఎవరికి ప్రాసిందీ వివరించబోవడం గమనార్హమని ఇక్కడి పరిశీలకులు భావిస్తున్నారు. అదే విధంగా మావో పేరునామాను. ఆదేశక సూత్రాలను చియాంగ్ చింగ్ పార్టీకి చేసినట్లు, హార్బిన్‌లో జరిగిన ప్రచారానికి అర్థం ఆ నోట్ ఆమె చేతికి చిక్కినట్లు సూచిస్తున్నదని, అట్టిస్థితిలో అందులో మావో ఏమిప్రాసిందీ హువా వర్గానికి తెలియడం అసంభవమని కూడా వారు భావిస్తున్నారు.

రాష్ట్రపతికి రాజ్యాంగ సవరణాధికారం

ప్రజాస్వామ్య విరుద్ధం కాదని వివరణ

న్యూఢిల్లీ, అక్టోబర్ (సమాచార్)

44 వ రాజ్యాంగసవరణబిల్లులోని 59వ క్లాజు వివరితమైనదిగానీ ప్రజాస్వామ్య విరుద్ధమైనదిగాని కాదని కేంద్ర న్యాయశాఖ సహాయమంత్రి డాక్టర్ వి.ఎ. సయీద్ మహమ్మద్ నేడిక్కడ అన్నారు.

ప్రస్తుత రాజ్యాంగ సవరణ బిల్లులోని సవరణలను అమలు జరపడంలో ఏవైనా చిక్కులు ఏర్పడిన పక్షంలో వాటిని తొలగించడానికి 59 వ క్లాజు ద్వారా అధికారం లభిస్తుందని ఆయన అన్నారు.

పార్లమెంటుకు మాత్రమే ఉండే రాజ్యాంగసవరణ అధికారాన్ని రాష్ట్రపతికి సంక్రమింపజేయడం ప్రజాస్వామ్యవిరుద్ధమని కొందరువిమర్శిస్తున్నారనీ ఈ విమర్శ పైకి సక్రమమైనదిగానే కనబడినా పూర్వకాలం నుండి వివిధ దేశాలలోని శాసనాధికారాలను పరిశీలించినట్లయితే ఇట్టి విమర్శకు అస్కారం ఉండదనీ ఆయన అన్నారు.

పూర్వపు రాజ్యాంగాన్ని మార్చి కొత్త రాజ్యాంగాన్ని ఏర్పాటుచేసిన సందర్భాలలో గానీ రాజ్యాంగాన్ని సవరించిన సందర్భాలలోగాని వాటి అమలులోవచ్చే లోపాలను ఇబ్బందులను తొలగించడానికి ఏదో ఒక వ్యవస్థకు అధికారం ఉండడం అవసరమనీ, పార్లమెంటు సమావేశాలు నిరంతరం జరిగేవికావనందువల్ల అట్టి అధికారాన్ని రాష్ట్రపతికి లభింపజేయడం అవసరమౌతుందనీ ఆయన అన్నారు.

ఈ విషయంలో అమెరికా పత్రికలలో వచ్చిన విమర్శలను గురించి డాక్టర్ సయీద్ మహమ్మద్ ప్రస్తావిస్తూ అమెరికా రాజ్యాంగం ప్రకారం అమెరికా అధ్యక్షునికి చాలా హెచ్చు అధికారాలు ఉన్నాయనీ పార్లమెంటుకుగాని మంత్రి వర్గానికిగాని అధ్యక్షుడు జవాబుదారుగా ఉండవలసిన అవసరం లేదని గత కొద్ది సంవత్సరాలలో అమెరికా పార్లమెంటు ఆమోదించిన 56 శాసనాలను అధ్యక్షుడు వీటో చేశారనీ అంతటి హెచ్చు అధికారాలు అమెరికా అధ్యక్షునికి ఉండగా భారత రాష్ట్రపతి రాజ్యాంగ సవరణ అధికారం ఇవ్వడం విషయమై అమెరికావారు విమర్శించడం అసంబద్ధమనీ అన్నారు.

మున్సిముల కుటుంబ నియంత్రణ సమస్య

కుటుంబ నియంత్రణను ఇస్లాంమత వ్యతిరేకంకాదనీ ఇస్లాంమత గ్రంథాలలో అట్టి వ్యతిరేకత ఎక్కడా కానరావడంలేదని మతాధిపతులు తెలియజేశారనీ డాక్టర్‌సయీద్ అహమ్మద్ అన్నారు.

ఇస్లామిక్ దేశాలైన పాకిస్తాన్, ఇరాన్ వంటి దేశాలలోకూడా పెద్దపట్టున కుటుంబ నియంత్రణ కార్యక్రమాలనునిర్వహిస్తున్నారని ఆయన చెప్పారు.

రాష్ట్రపతి శ్రీ ఫక్రుద్దీన్ అలీ అహమ్మద్‌తో తాము ఇటీవల ఇరాన్‌లో పర్యటించినప్పుడు అక్కడ ఇస్లాం మతాధికారులతో ఈ విషయాన్ని గురించి సంప్రదించగా ఇస్లాం మత గ్రంథాలలో కుటుంబ నియంత్రణకు వ్యతిరేకంగా ఏమీ లేదని వారు తెలియ జేశారని డాక్టర్ సయీద్‌అహమ్మద్ చెప్పారు.

రాక్సెన్నీ కామాయనీ నృత్యప్రదర్శనం

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాదు, అక్టోబర్ 24

శ్రీ నటరాజ రామకృష్ణ ప్రధాన అమెరికన్ శిష్యురాలు శ్రీమతి రాక్సెన్నీ కామాయన్‌గుప్త ఈ నెల 21న రవీంద్రభారతిలో ఆంధ్ర నాట్యం (భరత నాట్యం, దేవాలయ నృత్యం, కూచిపూడి) ప్రదర్శించి ప్రేక్షకులను ముగ్ధులను చేశారు.

శ్రీమతి రాక్సెన్నీకి ప్రాచీన భారతీయ నృత్యాలంటే ఆసక్తి హెచ్చు ముఖ్యంగా ఆంతరించి పోయిన ఆంధ్ర దేవాలయ నృత్య పునరుద్ధరణకు, ప్రాచీన నృత్య సంప్రదాయ పరిశోధన, వ్యాప్తులకు తమను కరకరంగా శ్రద్ధచూపుతుంది. ఈమె న్యూయార్క్‌లో స్థాపించే వేంకటేశ్వరాలయంలో పూర్తిగా మూడుగంటలపాటు దేవాలయ నృత్యాన్ని ప్రదర్శిస్తుంది.

21 వ శతాబ్దిలో జరిగిన నృత్య ప్రదర్శనకు జవాహర్‌లాల్ సాంకేతిక విశ్వవిద్యాలయం వైస్‌ఛాన్సలర్ శ్రీ ఎం. వి. రాజగోపాల్ ముఖ్యాతిథిగా వున్నారు. ఆయన శ్రీమతి రాక్సెన్నీ నాట్యవాటవిని, భారతీయ నృత్యాలను అభ్యసించడంలో అమెరికుల శ్రద్ధాసక్తులను ప్రశంసించారు.

130 కిలోల గంజా స్వాధీనం

కర్నూలు, అక్టోబర్ 24

సంకికొట్టూరు తాలూకా పగిడియాల గ్రామంలోని ఒక ఇంటిపై పోలీసులు ఈ నెల 21న దాడిచేసి 130 కిలోల గంజా స్వాధీనం చేసుకున్నారు. దీనిని హైదరాబాద్ తీసుకువెళ్ళి విక్రయించడానికై పడి జిప్తాలలో సిద్ధంచేసి ఉంచారని పోలీసులు చెప్పారు.

ఈ సందర్భంగా కార్యభక్తులిద్దరినీఅరెస్టు చేసి పోలీసు కస్టడీలో ఉంచారు.

విశాఖ షిప్ యార్డు అధికారులతో స్పెయిన్ ప్రతినిధుల చర్చలు

విశాఖపట్నం, అక్టోబరు 24 (సమాచార్)

అరుగురు సభ్యులుగల స్పెయిన్ ఉన్నతాధికార వాణిజ్య ప్రతినిధివర్గం నిన్న ఇక్కడి హిందుస్థాన్ షిప్ యార్డు నౌకా నిర్మాణ కేంద్రాన్ని సందర్శించి, డిజైన్లు, పరికరాల సరఫరా అవకాశాలనుగురించి చర్చలు జరిపింది.

శ్రీ వి. కె. దియాజ్ నవరోజ్ నాయకత్వానగల ఈ ప్రతినిధివర్గం హిందుస్థాన్ షిప్‌యార్డ్ అధ్యక్షులు, మేనేజింగ్‌డైరెక్టర్ అడ్మిరల్ కె. ఆర్. రామనాథ్‌తోను ఇతర ఉన్నతాధికారులతోను చర్చలు జరిపారు.

పెద్ద పెద్ద నౌకల డిజైన్లను, నౌకల నిర్మాణానికి కావలసిన పరికరాలను హిందుస్థాన్ షిప్‌యార్డుకు సరఫరాచేసే విషయమై చర్చలు జరపడానికి ఈ ప్రతినిధివర్గం ఇక్కడకు వచ్చింది.

కలకత్తాలోని గార్డెన్‌రీచ్‌వర్క్‌షాప్, బొంబాయిలోని మజగాన్‌డాక్స్ కేంద్రాలను కూడా ఈ ప్రతినిధులు సందర్శించారు. ఢిల్లీలో వీరు భారత అధికారులతో తుది దఫా చర్చలు జరుపుతారు.

థాయ్‌లాండ్‌లో అధికారుల బర్తరఫ్

బ్యాంకాక్, అక్టోబర్ 24 (రాయిటర్)

థాయిలాండ్‌లో పలువురు సివిల్ ఉన్నతాధికారులకు ఉద్వాసన చెప్పినట్లు నేడు ప్రకటించారు.

థాయిలాండ్ నుండి అమెరికా సేనల ఉపసంహరణ కోసం సంప్రదింపులు సాగించిన విదేశాంగ శాఖ ఉప కార్యదర్శి ఆనంద్ పాన్యారచున్ కూడా వారిలో ఉన్నారు.

ఇదిలా ఉండగా భద్రత వ్యవస్థకు పేరుచెప్పిన పలువురుఅధికులను విన్న ఉపసంహరించారు.

హిందూస్థాన్ షిప్ యార్డ్ కొత్తనౌక జలప్రవేశం

విశాఖపట్నం, అక్టోబర్ 24 (సమాచార్)

హిందూస్థాన్ షిప్‌యార్డ్ సంస్థ నిర్మించిన "ఎం. వి. వా మెదర్ గంగ" అనే రవాణా నౌకను నేడిక్కడ జలప్రవేశం చేయించారు.

21,600 టన్నుల బరువైన ఈ నౌక గంటకు 16 నాటికల్ మైళ్ల చొప్పున (నాట్ - 1852 మీటర్లు) ప్రయాణిస్తుంది. నోవాలోని ఒక ప్రయివేట్ కంపెనీకోసం దీనిని నిర్మించారు.

హిందూస్థాన్ షిప్‌యార్డ్ సంస్థ దీనితో కలిపి ఇప్పటికి మొత్తం 71 నౌకలు నిర్మించి, ఆయాసంస్థలకు అప్పగించింది.

ఈ నౌకను అతిక్రమం కేవలం 16 నెలల కాలంలో నిర్మించి రికార్డు నెలకొల్పినట్లు షిప్‌యార్డ్ చేర్మన్ అడ్మిరల్ కె.ఆర్ రామనాథ్ చెప్పారు. ఇంతకుముందు 22 నెలలకుగాని పూర్తిచేయలేక పోయేవారు.

విచారణలో ఉన్న కేసుల సంఖ్య 5 లక్షలు

న్యూఢిల్లీ, అక్టోబర్ 24 (సమాచార్)

దేశంలోని 18 హైకోర్టులలో ఈ సంవత్సరం జూన్ ఆఖరునాటికి సుమారు 5 లక్షల సివిల్, క్రిమినల్ కేసులు ఇంకా విచారణలో ఉన్నాయి.

ఈ కేసులలో అత్యధికభాగం అలహాబాద్ హైకోర్టులోనూ అత్యల్పభాగం సిక్కిం హైకోర్టులోనూ, విచారణలో ఉన్నాయి.

అలహాబాద్ హైకోర్టులో 91,936 సివిల్ కేసులు 21,494 క్రిమినల్ కేసులు విచారణలో ఉండగా సిక్కింలో 20 సివిల్ కేసులు 5 క్రిమినల్ కేసులు విచారణలో ఉన్నాయి.

ఆంధ్ర ప్రదేశ్‌లో 18,405 సివిల్ కేసులు, 1432 క్రిమినల్ కేసులు విచారణలో ఉన్నాయి.

సర్వమానవ సౌభ్రాతృత్వాన్ని ప్రవచించిన బహాఉల్లా

నార్ల తాతారావు అభిభాషణ

సికింద్రాబాద్, అక్టోబర్ 24

బహాయి మత స్థాపకుడైన బహాఉల్లా బోధనలకు ఐక్యరాజ్య సమితి ప్రతినిధి మని రాష్ట్ర విద్యుచ్ఛక్తి బోర్డు అధ్యక్షుడు శ్రీ నార్ల తాతారావు అభివర్ణించారు.

ఇండ సిగరాలు చెందిన బహాయి మత స్థులు నేటి సాయంత్రం ఇక్కడి ఏర్పాటు ఇనిన ఒక సభకు ఆయన ముఖ్య అతిథిగా విచ్చేసారు.

సర్వమానవ సౌభ్రాతృత్వాన్ని ప్రవచించిన బహాఉల్లా ఆశయాలను ఐక్యరాజ్యసమితిలో వ్యాప్తిలో ఉన్నాయని ఆయన అన్నారు.

మతానికి, సైన్సుకు మధ్య వరస్పర సంబంధం ఉండాలని బహాయి మతస్థులు కోరుతారు. దీనికి వీటి మధ్య ఎలాటి సంఘర్షణలు ఉండరాదని ఆయన అన్నారు.

బహాయి మతాన్ని విశ్వవ్యాప్తం చేయడానికై మరింత కృషి అవసరమని శ్రీ తాతారావు అన్నారు.

వివిధ ప్రాంతాలు, దేశాల ప్రజలమధ్య వ్యాప్తాన్ని రగుల్గొల్పడంలో ఐక్యరాజ్య సమితిపాత్ర గుర్తుతగ్గదైనది. ప్రశంసనీయమైనదని ఉస్మానియా విశ్వవిద్యాలయం చరిత్రశాఖ అధిపతి డాక్టర్ సరోజినీరేగాని అన్నారు.

ప్రొఫెసర్ తత్వేది బహాయి మత ప్రాముఖ్యత గురించివివరించారు. శ్రీ పోతు కూచి సాంబశివరావు ప్రభృతులు ప్రసంగించారు.

రాజ్యాంగ సవరణకు ముస్లింలీగ్ మద్దతు

న్యూఢిల్లీ, అక్టోబర్ 24 (సమాచార్)

భారతీయ ముస్లింలీగ్ ఆధ్వర్యంలో నేడిక్కడ జరిగిన ముస్లిం నాయకుల సమావేశం రాజ్యాంగ సవరణ ప్రతిపాదనపట్ల హర్షం వ్యక్తం చేసింది.

దేశాభివృద్ధి ఆర్థికాభివృద్ధికి తోహదం చేయడానికి వీలుగా రాజ్యాంగ సవరణలు అవసరమని ఈ సభ భావిస్తున్నది.

జిలానీ హర్షం

హైదరాబాదు, అక్టోబరు 24(సమాచార్)

ఈ నెలాఖరున ఇక్కడ ముస్లిం విద్యా మహాసభ ఏర్పాటు జేస్తున్నందుకు భారత హజ్ సమాజ్ ప్రధాన కార్యదర్శి శ్రీ జిలానీ హైరాక్ నేడొక పత్రికా ప్రకటనలో హర్షం వెలిబుచ్చారు.

క్రీడాభూమి

ఇన్నింగ్ తేడాతో హైద్రాబాద్ జట్టు గెలిచే అవకాశం

పరంగల్, అక్టోబర్ 24 (సమాచార్)

కేరళ జట్టు హైదరాబాద్ చేతిలో ఇన్నింగ్స తేడాతో ఓటమిని జయించడానికి ఇంకా 65 పరుగులు చేయవలసి ఉంది. ఉన్న వికెట్లు రెండు మాత్రమే. పాలీఅన్ అయిన కేరళ జట్టు రెండవ ఇన్నింగ్స్‌లో నేడు ఆట ముగిసే సమయానికి 119 పరుగులకే 8 వికెట్లు కోల్పోయింది. ఇన్న హైదరాబాద్ జట్టు 7 వికెట్లకు 81పరుగుల వద్ద తొలి ఇన్నింగ్సను డిక్లేర్ చేసినది.

ఆ తరువాత నిన్న ఆట ముగిసే సమయానికి రెండు వికెట్లప్పటికి 82 పరుగుల స్కోరుతో ఉన్న కేరళ జట్టులో నేడు తొలి ఇన్నింగ్సులో 137 పరుగులకే అంతా అవుట్ కావడంతో పాలీ అన్ అవలసి వచ్చినది. కేరళ రెండవఇన్నింగ్స ఆటలో హైదరాబాద్‌జట్టు బౌలర్ ఎమ్. పి. కృష్ణారావు అత్యంత నైపుణ్యాన్నిప్రదర్శించాడు 45 పరుగులిచ్చి ఆరు నాలుగువికెట్లు తీసుకున్నాడు. అతని బౌలింగ్ గురికి ఎదురైన కేరళ బాట్స్‌మన్‌లలో రమేష్ సంపత్ 33, సత్యేంద్రన్ 16, జె. జె. మహేంద్ర 30, ముఖ్యులు.

స్కోరు:- కేరళ తొలి ఇన్నింగ్సు: జి. జె. రామదాస్-బి-అబిదాలి 5, ఎం. సోమన్ సి-నరసింహారావు-బి-జ్యోతిప్రసాద్ 14; ఎస్. ఎస్. గాడ్విన్-ఎల్. బి. డబుల్‌యూ-బి-రామనారాయణ్ 8; సత్యేంద్రన్-నాటవుట్ 57; ఎస్. తంపురన్-ఎల్. బి. డబుల్‌యూ-బి. రామనారాయణ్ 0. జె. కె. మహేంద్ర-రన్‌అవుట్ 8. బి. సివాదాస్. ఎల్. బి. డబుల్‌యూ-బి- అబిదాలి 19, బాలు వెంకటేశ్, ఎల్. బి. డబుల్‌యూ-బి. అబిదాలి 0; సుబ్రమణ్యమ్, స

ఎక్సైజ్ అధికారులపై సాయుధుల దాడి

శ్రీకాకుళం, అక్టోబర్ 24 (సమాచార్)

ఇక్కడకు 40 కిలోమీటర్ల దూరంలోగల పోపిల్లి గ్రామంలో అక్రమసారాయి తయారుచేస్తున్న కొంతమంది వ్యక్తులు కర్రలు, కత్తులతో గత గురువారం ఎక్సయిజ్ సబ్‌ఇన్‌స్పెక్టర్ పైన, కానిస్టేబుల్స్ పైన దాడిచేశారు.

ఈ గ్రామంపై ఎక్సయిజ్ అధికారులు దాడిచేసి ఐదుగురు వ్యక్తులను అరెస్టుచేసి, అక్రమంగా ఉత్పత్తిచేస్తున్న సారాయిని స్వాధీనపరచుకున్నారు. అయితే, కొందరు వ్యక్తులు సాయుధులై అధికారులపై తిరగబడి అరెస్టుచేసిన వ్యక్తులను విడిపించుకుని, స్వాధీనపరచుకున్న సారాయినంతటినీ తిరిగి తీసుకుని వెళ్ళిపోయారు.

పోలీసు చర్యలు జరుగుతున్నవి.

ఆంధ్ర భూమి

1-11-76 తేదీనుండి ప్రకటనరేట్లలో మార్పు

కాజువల్ (240 వె. మీ వరకు)	వెంటి మీటరు	రు. 6/-
కంట్రాక్టు (250 వె. మీ 12 నెలలు)	"	రు. 4/-
ప్రాస్పెక్టసు కంపెనీ మీటింగ్స్, పబ్లిక్ నోటీసు, టెండర్ నోటీసులకు	"	రు. 8/-
బైర్డున్ స్పేస్	"	రు. 7/-
కాజువల్ పానల్		రు. 40/-
కంట్రాక్టు (26 పానల్స్×12 నెలలు) పానల్		రు. 30/-

మొదటి పేజీ (రనింగ్ సైజు 15 వె.×2) 40% అదనం పెషోలన్
ఇతర గ్యారంటీ పొజిషన్లకు 25% అదనం
మొదటి పేజీ హాఫ్ (రనింగ్ సైజు 20×8) 100% అదనం
బి. ఇ. ఎస్. ఎస్-సర్చార్జి 20%

యజమానులకు గమనిక

ఎంప్లాయిస్ స్టేట్ ఇన్సూరెన్స్ చట్టం 1948 మీ ఫ్యాక్టరీకి లేక ఎస్టాబ్లిషమెంట్‌కు వర్తిస్తుంది.

హైదరాబాద్ మరియు సికింద్రాబాద్, సిర్పూర్, కాగజ్‌నగర్, వరంగల్ ఆదోని, విజయవాడ, మరియు విశాఖపట్నం కేంద్రాలలో వున్న యెడల గత ఎన్నెండు నెలలలో ఏ సమయంలోనైనా

1. మీ ఫ్యాక్టరీ/ఎస్టాబ్లిషమెంట్‌లో 10 లేక పైగా వ్యక్తులను జీతాలపై నియమించినగాని మరియు మాన్యుఫాక్చరింగ్ ప్రాసెస్‌లో విద్యుత్ ఉపయోగించిన లేక

   మీ ఫ్యాక్టరీ/ఎస్టాబ్లిషమెంట్, షాపు, రెస్టారెంట్, హోటల్, సినిమా, థియేటర్, రోడ్‌మోటార్ ట్రాన్స్‌పోర్ట్ ఎస్టాబ్లిషమెంట్ లేక బార్లు సంస్థలో జీతాలపై 20 లేక అంతకుపైగా వ్యక్తులను నియమించినగాని

   ఇ.ఎస్.ఐ పథకం అమలుపరచబడినట్టి ఇతర కేంద్రాలలో

2. మీ ఫ్యాక్టరీ/ఎస్టాబ్లిషమెంట్‌లో జీతాలపై 20 లేక పైగా వ్యక్తులను నియమించినగాని లేక మాన్యుఫాక్చరింగ్ ప్రాసెస్‌లో విద్యుత్ ఉపయోగించినట్లయితే ఏ ఫ్యాక్టరీ/ప్రైత్రెలిన ఏ నోటిఫైడ్ సంస్థలోనైనా ముఖ్యంగా ఎంప్లాయిస్ స్టేట్ ఇన్సూరెన్స్ చట్ట ప్రావిజన్ల ప్రకారం కాంట్రిబ్యూషన్లు కట్టాలి.

గ్రహపరచుకోండి :- (ఎ) మీ ఫ్యాక్టరీ/ఎస్టాబ్లిషమెంట్‌కు సంబంధించి ఎంప్లాయర్స్ రిజిస్ట్రేషన్ కార్డు (ఫారమ్-01) సక్రమంగా పూర్తిచేసి అందజేశారా?

(బి) తమ డిక్లరేషన్ ఫారాలను సక్రమంగా అందజేస్తూ ఇన్సూర్డ్ వ్యక్తులుగా మీ ఉద్యోగులు రిజిస్టరయ్యారా?

(సి) చట్టం మరియు రెగ్యులేషన్లలో చెప్పబడిన విధంగా గడువులోగా చందాలను చెల్లిస్తున్నారా?

మీరు చెల్లించలేదనైనా/అలక్ష్యంచేసినా ఎంప్లాయిస్ స్టేట్ ఇన్సూరెన్స్ శాఖాలు మీ ఉద్యోగులకు లభించవు, మరియు ప్రావిడెంట్ ఫండ్‌కు ఇతర పెనాల్టీలు మీరు కట్టాలి.

వివరాలకు మరియు సహకారానికి మీ సమీప స్థానిక కార్యాలయము లేదా 5-9-28, సిల్‌పోర్ట్‌రోడ్, హైదరాబాద్-500483 (టెలిఫోను నెం. 34819/379011 చిరునామావద్దగల రీజినల్ కార్యాలయమును సంప్రదించండి.

జారీ చేయువారు

రీజనల్ డైరెక్టర్

ఇ.ఎస్.ఐ. కార్పొరేషన్, ఆంధ్రప్రదేశ్

హైదరాబాద్.

వెంకటేశ్వర గ్రూప్

మొదట వచ్చినవారికి మొదట

మొదట వచ్చిన వారికి మొదట అనే పద్ధతి పైన నెంబర్ల కేటాయింపు గలదు. చేత్తుకొనుటకు సభ్యత్వములు కొద్దిగానే వున్నాయి.

మొదటి డ్రా

హైదరాబాద్ (ఆం. ప్ర) లో కేవీ. ప్రదేశం త్వరలో తెల్పబడును.

కొత్త జాబితాలో చేరుటకు రు. 25/- (మొదటి నెలకు)

మీ సమీపమున వున్న బ్రాంచి ఆఫీసులో గాని
లేదా
ఆంధ్ర బ్యాంక్ లిమిటెడ్‌లోగాని
మీ పూర్తి పేరు, చిరునామా పెద్దక్షరాల్లోయిస్తూ చెల్లించండి.

త్వరపడండి! నేడే చేరండి.

ఎక్కువ వివరాలకు సంప్రదించండి/ వ్రాయండి.

లేదా

గుజరాత్ సేవింగ్స్

ఆంధ్రా మెయిన్ బ్రాంచీలు:-
3-6-349, బ్యాంక్ స్ట్రీట్, కోఠి, హైదరాబాద్-500001.
న్యూ కాజీమహల్ హోటల్ ఎదుట. టెలి: 53706.
- లీపెంట్ రోడ్, గాంధీనగర్, కొత్వారీ బిల్డింగ్, విజయవాడ-3.
- 48-22-3, స్టీవర్ రోడ్, విశాఖపట్నం-530004.

అన్ని రోజులలో పని వేళలు: ఉదయం 9-00 నుండి రాత్రి 9గం. వరకు.

బ్రాంచీలు

- 33-39, ఆంధ్రలోక్ బిల్డింగ్, 111, సరోజినీదేవి రోడ్. కోరమాండల్ ఎదుట. సికింద్రాబాద్-3.
- 3-4-577 బోర్డ్ అప్ రెస్టోరెంట్ (ఎక్సైజ్) ఎదుట, నారాయణగూడ, హైదరాబాద్-500029. టెలి: 84405.
- సుధారోడ్, సంతోష్ స్వీట్స్ ఎదుట, సికింద్రాబాద్. 3
- డాక్టర్ సుజేదార్స్ క్లినిక్ పైన, గాంధీరోడ్, నిజామాబాద్.
- అనంత్ లాడ్జి బిల్డింగ్, హన్మకొండ చౌరస్తా, వరంగల్ జిల్లా

లేక

హెచ్. ఒ. 518, కల్యాణదేవ రోడ్, బొంబాయి-400002. టెలి: 910605, 810538

లేదా ఏదైనా ఆంధ్రాబ్యాంక్ బ్రాంచి.

లేదా

మీ ఏజంట్లకు

ఇండియా అంతటా బ్రాంచీలు గలవు.

ఆంధ్ర యువతీయువకులు పంజాబ్‌గాంధీ పంచమాత్ర కార్యక్రమాన్ని విజయవంతంచేయడానికి విన్నయించుకొని సహకరించిన కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ ఎ. వరప్రసాదరావుకు పదకాన్నులు ఇచ్చుకొంటున్న దృశ్యం. చిత్రంలో ఆంధ్రప్రదేశ్ యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి శ్రీ పి. హెచ్. వెంకటేశ్వరరావు నగర యువజనకాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ ఎం. ఎ. కరీమ్ సికింద్రాబాద్ సేవదళ్ స్టూడెంట్స్ యూనియన్ అధ్యక్షుడు శ్రీ పి. లక్ష్మణ్‌గౌడ్, శ్రీ జి. నిరంజన్, శ్రీ లక్ష్మీనారాయణ ప్రభృతులు చిత్రంలో ఉన్నారు.

9 లక్షల ఖర్చుతో త్యాగరాయ గానసభ ఆడిటోరియం నిర్మాణం

ఉగాదినాడు ప్రారంభోత్సవానికిసన్నాహాలు

(ఆంధ్రభూమి ప్రతినిధి)
హైదరాబాద్, అక్టోబర్ 24

అంటనగరాలలో సంగీత, నృత్య, నాటక కళల అభివృద్ధికి కృషిచేస్తున్న విద్యానగర్ (చిక్కడపల్లి) త్యాగరాయ గాన సభవారు దాదాపు తొమ్మిదికళల బృందాలతో నిర్మిస్తున్న ఆడిటోరియం, కళ్యాణమండపం "పింగళి"తగిలి జాతికి అర్పించుకోనున్నారు. నవంబర్ 28 మంగళ 28 వరకు జరిపే పద్మ పద్మాల ఉత్సవాల్లో వీరయితే స్వంత ఆడిటోరియంలోనే పద్మవిభూషణులు జరుపదలుస్తున్నారు. తత్ఫలితంగా సంగీత భూషణ శ్రీ దాక్కా శ్రీరామమూర్తిని పద్మవిభూషణ్ ఉపాధ్యాయ బిస్మిల్లాఖాన్ మహా నాయి కార్యక్రమంద్వారా ఈ భవనపునర్నిర్మాణాన్ని పూర్తి చేయడానికి విధులను కేటరించ వలసిందిగా కోరారు.

సభ అధ్యక్షులు శ్రీ చెన్నుపాటి పాలకి ప్రధాన కార్యదర్శి శ్రీ కె. సుబ్బారావు పత్రికా ప్రతినిధులకు చేసిన ఈ సమాచారాన్ని తెలిపారు. ఇప్పటివరకు తత్ఫల నిర్మాణంపై నాలుగువ్వరలక్షల రూపాయలు ఖర్చు చేశామని కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన సంతగా సమాచారమిత్రంలో రాష్ట్రప్రభుత్వం అర్థిక సహాయాన్ని ఇవ్వగలదని విశ్వసిస్తున్నామని వారు తెలిపారు.

1966 మే లో స్థాపించబడ్డ ఈ సభ అంటనగరాల ప్రజలు ముఖ్యంగా మధ్య తరగతివారిహృదయాలలో కళాపిపాసికలిగేందుకు తుపడని దాదాపు 800మంది సభ్యులున్నారని వారు తెలిపారు. త్యాగరాలుగా సభ సభ్యులు సర్వస్వాన్ని త్యాగం అవసరమైనా అవుతుంది. నెలకు కనీసం ఒక కార్యక్రమమైనా సభవారు సంగీత నృత్య నాటకరంగాలలో ఉపకళా కారులకు ప్రోత్సహించుతూ ఉండటమేకాక ఇప్పటివరకు పద్మభూషణ్ ఎం. ఎల్. వసంతకుమారి, మహామహోపాధ్యాయ పద్మశ్రీ తుమ్మలపాలెం కృష్ణమాచార్యులు, డాక్టర్ వీణాపాణి, విద్వాన్ సుబ్రహ్మణ్యశాస్త్రి, పద్మశ్రీ డాక్టర్ బాలమురళీకృష్ణకుమారి శ్రీరంగం గోపాలరత్నం, శ్రీ హరి జాగర్లమూడి, పద్మశ్రీ రత్నాకర్ శ్రీ వింధ్యమూరి వరద రావు అయ్యంగార్, పద్మశ్రీ నేదునూరి పద్మనాభయ్య, ప్రొఫెసర్ సంధ్యా వందనం శ్రీనివాసరావు, శ్రీ కోలంవెంకట రాజు, శ్రీ ఎం. ఎస్. రామారావు గారలను సన్మానించారు.

చిక్కడపల్లి అశోకనగర్ రోడ్డుపైనగల కేంద్ర గ్రంథాలయం సమీపంలో 16వందల చదరపు గజాల స్థలంలో నిర్మించిన ఈ ఆడిటోరియం, కల్యాణ మండపానికి కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వాని జిల్లాధర్మనిధి వారు పలువురు దాతలు ఆర్థికంగా తోడ్పడినారు. ఇంకా ప్లాస్టరింగ్, పారింగ్, ధ్వనిమంత్ర పరికరాలు, రంగస్థల సీట్లు, లైటింగ్, కాలిబర్ పరికరములు పూర్తిగావలసి ఉన్నాయి. ఈ పనులకై ఇంకొక నాలుగున్నర లక్షలు అవసరం కాగలవు. ఈ భవనానికై మరికొంత స్థలాన్ని సేకరించి ఆడిటోరియంలో పనిని దాదాపు వెయ్యిసీట్లకు పెంచడానికి ప్రయత్నిస్తున్నారు. వివాహాలు మొదలయిన శుభకార్యాలు జరుపడానికై తగిన గదులు, హాళ్లు, వంటశాల మొదలయిన వసతులున్నాయి.

నవంబర్ 28 మంగళ 28 వరకు జరిగే పద్మ పద్మాల ఉత్సవాలలో సంగీత నృత్య నాటకరంగాలలోని ప్రముఖులు మంగళంపల్లి బాలమురళీకృష్ణ, ఉస్తాద్ బిస్మిల్లాఖాన్, పాలఘాట్ కె. వి. నారాయణస్వామి, మహారాజపురం సంతానం, శ్రీమతి లక్ష్మీ శంకర్, కుమారి కల్యాణి, శ్రీమతి జి. వరలక్ష్మి బృందాలు పాల్గొనబోతున్నాయి.

చెరకు కనీస ధర పెంచాలని నిజామాబాద్ రైతుల అభ్యర్థన

(ఆంధ్రభూమి విలేకరి)
నిజామాబాద్, అక్టోబర్ 24

నిజామాబాద్ జిల్లా చెరకు ఉత్పత్తిదారుల సంఘం ఈ నెల 21 వ తేదీన శ్రీ బి. సాయిరెడ్డి అధ్యక్షతన సమావేశమై రాష్ట్రప్రభుత్వాలు చెరుకుపై ఇస్తున్న 150 రూపాయల కనీసధరను, 10 రూపాయలు రవాణా ఖర్చులకు సబ్సిడీ క్రింద చెల్లించాలని కోరుతూ తీర్మానించారు.

ఇటీవలి (76-77) సీజనుకు నిర్ణయించిన అదనపుధరను త్వరలో చెల్లించాలని, నిజాం సాగర్‌లో నీరు తక్కువగా వున్నందున నిజాం షుగర్ ఫ్యాక్టరీ, నిజామాబాద్ సహకార తక్కెడ ఫ్యాక్టరీ చెరుకును ముందుగానే ఆడించాలనేదానికి తీర్మానించారు. ఇంతకు ముందు ఆడించాలనికోరుతూ పలు తీర్మానం చేశారు. ఒకసారి ఉత్పత్తి జరుపుకుంటామనుకుంటే చెరుకు ఆడించడానికి ప్రభుత్వం అనుమతించాలని, రైతులు తమ పవర్ క్రషర్లద్వారా క్రషింగ్ చేయడానికి అనుమతించాలనికూడా ప్రభుత్వాన్ని కోరారు.

ఈ విషయమై జిల్లా కలెక్టరును, ప్రభుత్వాన్ని అభ్యర్థించాలని తీర్మానించారు.

కుటుంబ నియంత్రణ కోసం పంచాయతీలకు అవార్డులు

నిజామాబాద్ జిల్లా కలెక్టర్ శ్రీ టి. వి. ఆనంద్ కుమార్ ఈనెల 20వ యెల్లారెడ్డిలో జరిగిన సర్పంచుల గ్రామాభివృద్ధి సంఘాల సేవా సంస్థల ప్రతినిధుల, యువజన కాంగ్రెస్ కార్యకర్తల సమావేశంలో ప్రసంగిస్తూ, నవంబర్ 13వ తేదీవరకు యెల్లారెడ్డి తాలూకాకు నిర్ణయించిన 1300 కుటుంబ నియంత్రణ శస్త్రచికిత్సలను పూర్తి చేయడానికి కృషిచేయాలని కోరారు.

కుటుంబ నియంత్రణ శస్త్రచికిత్సలను యుద్ధ పరిస్థితి స్థాయిలో కొనసాగించే పంచాయతీలకు ప్రతి సమితిలోను మూడు నగదు బహుమతులు 5000 రూపాయలు, 3000 రూపాయలు, 1500 రూపాయలు ఇవ్వడానికి నిశ్చయించామని అట్లాగైన దరఖాస్తులను శస్త్రచికిత్సకోసం తేవడానికి సమితి, రెవిన్యూ సిబ్బందికి ఉత్తర్వులు చేశామని అన్నారు.

నాగిరెడ్డిపేట, బింగంపేట, గాంధారి, గోవిందపేట గ్రామాలలోనిచిన్న శిబిరాలలో వాటినికొనసాగిస్తూ శస్త్రచికిత్సలు పర్యాయ ప్రాతిపదికన జరుగుతాయన్నారు.

శ్రీయుతులు టి. జాలిగౌడ్, వెంకట్రామరెడ్డి, సుకేందర్‌రెడ్డి, టి. శ్రీ. మ్మిగుడూరు ప్రతినిధులు ప్రసంగించారు.

కామారెడ్డిలో కలెక్టర్ ప్రసంగం

జిల్లా కలెక్టర్ శ్రీ టి. వి. ఆనంద కుమార్ కామారెడ్డిలో జరిగిన సర్పంచుల, గ్రామాధికారుల, దోమకొండ, కామారెడ్డి పంచాయతీ సమితుల ప్రతినిధుల సమావేశంలో ప్రసంగిస్తూ, కామారెడ్డి తాలూకాలో పనబల్ 13వ తేదీలోగా 2500 శస్త్ర చికిత్సలు జరుపాలనే లక్ష్యం పూరించడానికి అందరూ కృషి చేయాలన్నారు.

కుటుంబ నియంత్రణ శస్త్ర చికిత్సలు చేసుకున్నవారికి అన్ని సౌకర్యాలు, సరిగ్గ స్థలాల పంచాయితీ, మొదలైన సహకార్యాలు అగ్రప్రాధాన్యం ప్రాతిపదికపై ఇస్తామని అన్నారు. లంబాడాలకు లక్షన్నర రూపాయల రుణం మంజూరు చేస్తామని, దీనిలో 30శాతం సబ్సిడీ వుంటుందని కలెక్టరు అన్నారు.

శ్రీయుతులు కె. రాజిరెడ్డి, కె. నారాయణరావు, రామచంద్రారెడ్డి, హరికృష్ణ గౌడ్, డాక్టర్ ఇ. సత్యనారాయణ, పి. బాపయ్య, ఇ. నారాయణరెడ్డి, ఎల్. శ్రీనివాసరెడ్డి మొదలగువారు ప్రసంగించారు.

బ్లాక్ డెవలెప్‌మెంట్ ఆఫీసర్ శ్రీ కె. పురుషోత్తమరెడ్డి దన్యవాదాలర్పించారు.

కామారెడ్డిసమితిలో పిట్లాశివనగర్, చిన్నమల్లారెడ్డి, కామారెడ్డి, యర్రమహేడ్, గ్రామాలలోను, దోమకొండసమితిలో పిట్లిపేట్, శిర్సాపూర్, రామసేట్, మాచారెడ్డిగ్రామాలలోని చిన్న శిబిరాలలో వాటినికొనసాగిస్తూ పర్యాయప్రాతిపదికన శస్త్రచికిత్సలు జరుగుతాయి.

26న తలపండుగు ఆనకట్టకు ప్రారంభోత్సవం

ఆదిలాబాద్, అక్టోబర్ 24

ఆదిలాబాద్ తాలూకా అలిమిడిగు గ్రామ పట్టకు ఈనెల 26వ తేదీన చిన్న నీటిపారుదల శాఖామంత్రి శ్రీ అనంత రెడ్డి ప్రారంభోత్సవం చేస్తారు. ఇదే రోజున లింగిలాలయానికికూడా శంకుస్థాపన చేస్తారు. రెవిన్యూశాఖామంత్రి శ్రీ పి. నరసారెడ్డి ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహిస్తారు.

కుటుంబ నియంత్రణ ప్రచారానికి ఊరేగింపు

(ఆంధ్రభూమి విలేకరి)
విజయవాడ, అక్టోబర్ 24

కుటుంబనియంత్రణ పథకాన్ని గురించి ప్రజలకు బాగా వివరించడానికి ఈ నెల 26 వ తేదీ సాయంత్రం విజయవాడ పట్టణంలో ఒక భవ్యమైన ఊరేగింపు నిర్వహించబడుతుందని కలెక్టర్ శ్రీ టి. వి. ఆనంద్‌కుమార్ చెప్పారు. ఈ ఊరేగింపులో పట్టణంలోని వ్యాపార, కార్మిక సంఘాల ప్రతినిధులు, విద్యార్థుల ప్రతినిధులు, ఉద్యోగుల పాల్గొంటారని అయన వివరించారు. ఊరేగింపు అనంతరం బహిరంగ సభ జరుగుతుంది.

పారిశుధ్య పనివారుల కాలనీకి శంకుస్థాపన

శివాజీనగర్ పారిశుధ్య పనివారల కాలనీకి ఇటీవల కలెక్టర్ శ్రీ టి. వి. ఆనంద్‌కుమార్ శంకుస్థాపన చేశారు. ఈ కాలనీలో మొత్తం 56 గృహాలున్నాయి. లక్ష 80 వేలరూపాయలు వ్యయమవుతుంది.

ఈ కార్యక్రమంలో మిలిటరీ మునిసిపాలిటీ కమిషనర్ శ్రీ కృష్ణస్వామి అతిథులకు స్వాగతం చెప్పారు. మునిసిపాలిటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీ వరదరాజారావు వందన సమర్పణ చేశారు. అంతకుముందు 2.12.200 రూపాయల వ్యయంతో నిర్మిస్తున్న అల్వాదాయ పట్టా జార గృహ నిర్మాణ పథకానికి కలెక్టర్ శంకుస్థాపన చేశారు.

జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా

మనూరు రు. 50.000/- ఖరీదు గల పబ్లిక్ సెక్టారు, డిప్యూటీ డైరెక్టర్ జనరల్, జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా సదరన్ రీజియన్, 6-1-72, ఆర్ కే పురం, హైదరాబాద్-500004 వారు 22-11-76 రోజే మధ్యాహ్నం 1 గంటవరకు సీలు చేసిన కవర్లలో కోటేషన్లు కోరుతున్నారు. వివరాలకు వైశాఖ రు. 1.160/- పెండర్ ఫారాలు, పి. ఓ. మ్యాప్, స్పెసిఫికేషన్లకు సంప్రదించండి. కాపీ సిద్ధం. జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా, సదరన్ రీజియన్ అడ్రస్: 5-5-449 మహబూబ్‌కా హోటల్ హైదరాబాద్-500001 మంగళ 4-11-76 నుండి 17-11-76 వరకు పెట్టుకు రు. 10/- చెల్లించి పొందవచ్చును.

davp 606(61)76

రుచికి-పుష్టికి మంచి ఆహారం

SIGN OF GOOD BREAD
VIP
BRAND OF QUALITY

విఐపి ఫుడ్స్

8-12 జీడిమెట్ల ఇండస్ట్రియల్ డెవలప్‌మెంట్ ఏరియా
సర్దార్ రోడ్, హైదరాబాద్

AP 1028

ఉచిత బహుమతి!
35 పైసల విలువగల ఒక
క్లాస్మిన్
త్రివేణి పెన్సిల్...
కాగితంతో చుట్టిన
ప్రతి
చావీ బార్
సబ్బుతోనూ



చావీ బార్
సబ్బు
ప్రతి ఉతుకులోను
గోద్రేజ్ యొక్కనాణ్యత!
త్వరపడండి! సరుకు ఉన్నంతవరకే ఈ బహుమతి!

గ్రామీణ కార్మికులకు కూడా భద్రతా చర్యల వర్తింపు

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, అక్టోబరు 24

కార్మికులకు వర్తింపజేస్తున్న భద్రతా చర్యలను గ్రామీణ ప్రజలకు కూడా అమలు వర్తింపజేయాలని పార్లమెంటుసభ్యుడు జాతీయ రవాణా కార్మికుల సమాఖ్య అధ్యక్షులు శ్రీ యశ్‌పాల్‌కపూర్ విన్నవించారు.

రాష్ట్ర ఉత్పాదకమండలి, జాతీయ కార్మిక భద్రతాసంస్థ, జవహర్‌లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయాల సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించే "భద్రతా విధానాలు-వాటి అమలు"పై పోస్టుగ్రాడ్యుయేట్ సర్టిఫికెట్ కోర్సుకు శ్రీ యశ్‌పాల్‌కపూర్ నేడు ప్రారంభోత్సవం చేస్తూ పై మాటన చేశారు.

పరిశ్రమలలో భద్రతా వ్యవహారాల ఇంజనీర్ల సంఖ్యను వాటిలోని కార్మికుల సంఖ్యనుబట్టి కాని ఆ పరిశ్రమ అవసరాలనుబట్టి నిర్ణయించడం అవసరమని ఆయన అన్నారు.

భద్రతా చర్యలను గురించి కార్మిక సంఘాలు కూడా కార్మికులకు తగు అవగాహన కలుగజేయడం అవసరమని ఆయన అన్నారు.

మన దేశంలోని కార్మికులు సాంకేతికంగా అభివృద్ధి సాధిస్తున్నప్పటికీ విదేశాలలో అభివృద్ధికార్యక్రమాలకు తోడ్పడినట్లే అభ్యసించబడుతున్నారనీ ఈ దృష్ట్యా విదేశాలకువెళ్ళే కార్మికుల స్థానాన్ని భర్తీ చేయడానికే కాక దేశంలో పెరుగుతున్న అవసరాలదృష్ట్యా కూడా కార్మికులకు శిక్షణావకాశాలను పెంచడం అవసరమనీ ఆయన అన్నారు.

రాష్ట్ర కార్మికమంత్రి శ్రీ టి. అంజయ్య ఈ సమావేశంలో ప్రసంగిస్తూ కార్మికుల భద్రతా చర్యలలో వారికి సరైన పోషణనుఇచ్చే ఆహారము, వారి పరిసరాలు వారి వేతనాలు కూడా దృష్టిలో ఉంచుకొనడం అవసరమని అన్నారు.

కార్మికుని కొనుగోలుశక్తి తక్కువగా ఉండడంవల్ల అతనికివసిలో భద్రతతక్కువ అవుతున్నదనీ ఈ లోపాన్ని తొలగించడానికి జాతీయ వేతన విధానం అవసరమనీ ఆయన అన్నారు.

మున్సిపల్ పాలనమంత్రి శ్రీ బల్లా దుర్గాప్రసాదరావు మాట్లాడుతూ భద్రతా చర్యలలో వాతావరణ కాలుష్యాలు జల కాలుష్యాలు శబ్దంవల్ల కలిగే హానిని కూడా దృష్టిలో కి తీసుకొనడం అవసరమని అన్నారు.

భారత సోవియట్ అర్థడాక్స్ చర్చిల సాన్నిహిత్యానికికృషి

న్యూఢిల్లీ, అక్టోబర్ 24 (సమాచార్)

భారతదేశంలోని అర్థడాక్స్ సిరియన్ చర్చి, రష్యా,తూర్పుయూరోపియన్ దేశాలలోని అర్థడాక్స్ చర్చిలు సన్నిహితమౌతున్నాయని మార్ మార్ల్ థెనిలియాస్, మార్‌తోమా మాథ్యూస్-1 (కాథెలిక్స్ చర్చి) ఇక్కడ జనక్‌పురిలో మార్‌థోమాయిన్ అర్థడాక్స్ సిరియన్‌చర్చికి శంకుస్థాపన చేస్తూ అన్నారు.

ఈయన కొయిలాన్‌బివస్, కండనాడ్ బిషప్‌లతో కలిసి నెల రోజులపాటు సోవియట్ యూనియన్, రుమేనియా, బల్గేరియాలలో పర్యటించి నిన్న తిరిగి వచ్చారు. ఈ దేశాలలోని రిచ్చ సభ్యులు, ఈ దేశంలోని అర్థడాక్స్ చర్చితో సన్నిహిత సంబంధాలు ఏర్పరచుకోవాలని వాంఛిస్తున్నారని ఆయన అన్నారు.

తమ ప్రతినిధి వర్గ పర్యటన తీర్థయాత్రగా సాగిందని, అక్కడి చర్చిలవారు కచ్చితంగా మతాన్ని పాటించే భక్తులుగా కనిపించారని, తమకు వారు ప్రభుత్వాధికారులు ప్రేమపూర్వకంగా స్వాగతం చెప్పారని ఆయన అన్నారు.

రాజ్యాంగ సవరణలపై విమర్శల ఖండన

హైదరాబాద్, అక్టోబర్ 24 (సమాచార్)

ప్రభుత్వం తలపెట్టిన రాజ్యాంగ సవరణల గురించి జరిగినంతగా ఇటీవలి చరిత్రలో మరింకే అంశంగురించి తీవ్ర స్థాయిలో చర్చలు, వాదోపవాదాలు జరగలేదని కేంద్ర న్యాయశాఖ సహాయమంత్రి డాక్టర్ వి. సయ్యద్ మహమ్మద్ ఇక్కడ అన్నారు.

ఈ అంశంపై జాతీయస్థాయిలో చర్చలు జరుగుతున్నాయి.

జాతీయ న్యాయవాదుల సంస్థ రాష్ట్రశాఖ వారు రాజ్యాంగ సవరణల గురించి, ఇతర అంశాలగురించి చర్చించేందుకై ఏర్పాటు చేసిన న్యాయవాదుల సభకు ప్రారంభోత్సవంచేస్తూ ఆయన పైవిధంగా అన్నారు.

ప్రభుత్వం తలపెట్టిన ఈ రాజ్యాంగ సవరణల గురించి ఢిల్లీలో ఇటీవల ఒక సమావేశంలో పలువురు ప్రతిపక్షనాయకులు చేసిన విమర్శలపై నేడాయన దృష్టిపెట్టారు.

రాజ్యాంగ సవరణల కమిటీ ప్రతిపాదించిన సవరణలకు దేశంలో వాతావరణం అనుకూలంగా లేదని కొందరు ప్రతిపక్ష నాయకులు ఢిల్లీ సమావేశంలో చేసిన విమర్శను గురించి ప్రస్తావిస్తూ ప్రస్తుతం దేశంలో అలజడులు లేవు ప్రశాంత వాతావరణం ఉండగా వాతావిధంగా దేశవాతావరణాన్ని అస్థంచేసుకోవడంలో ఔచిత్యం లేదని ఆయన అన్నారు. న్యాయబద్ధంగా అధికారంలోకి వచ్చిన ప్రభుత్వాన్ని పడగొట్టాలనుకొనేవారికీ, క్రమబద్ధమైన ప్రగతిని కాంక్షించలేని వారికీ మాత్రమే అలాంటి భయాలుంటాయని ఆ యన అన్నారు.

రాజ్యాంగ సవరణలు చేయడంలో పార్లమెంటుకు ప్రజల మద్దతులేదని ప్రతిపక్షనాయకులు చేసిన మరో విమర్శనుకూడా ఆయన ఖండించారు. దేశంలో సాంఘికార్థిక అభివృద్ధి సాధనకు అట్టి రాజ్యాంగ సవరణలు అవసరమని 1970-71 కాంగ్రెస్ ఎన్నికల ప్రణాళికలో నిర్దిష్టంగా నొక్కి చెప్పడం జరిగిందని ఆయన గుర్తుచేశారు. ఆ విధంగా ఆ ప్రతిపాదనను ప్రజలముందుంచడం, దానికి ప్రజల మద్దతు లభించడం ఏనాడో అయిందని ఆయన అన్నారు.

గతసారి ఎన్నికలలోపోలయిన వోట్లలో 43 శాతం వోట్లు మాత్రమే కాంగ్రెస్‌పార్టీ గెలుచుకొన్నదనీ, అందువేత కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నా అది ప్రజలకు పూర్తి ప్రాతినిధ్యం వహిస్తున్నట్లు లెక్కలోకి రాదనీ మార్క్సిస్టుపార్టీ నాయకుడు శ్రీ ఇ.ఎమ్.ఎస్. నంబూద్రిపాద్ చేసిన విమర్శనుకూడ శ్రీ సయ్యద్ మహమ్మద్ త్రిప్పికొట్టారు. శ్రీ నంబూద్రిపాద్ కేరళలో ప్రభుత్వాన్ని స్థాపించినప్పుడు ఆయన పార్టీ 61 శాతం వోట్లు మాత్రమే గెలుచుకొన్నదని ఆయన అన్నారు.

కేవలం సాంఘిక ఆర్థిక అభివృద్ధి సాధనకు రాజ్యాంగాన్ని మార్చవలసిన అవసరంలేదన్న విమర్శను కూడ ఆయన త్రోసివుచ్చారు. "ఆర్థికాభివృద్ధికై ఉద్దేశించిన ప్రభుత్వ శాసనాలెన్నింటిని గతంలో కోర్టులు కొట్టివేయలేదు" అని ఆయన అడిగారు.

వ్యక్తిగత హక్కులకు స్వేచ్ఛలకు భద్రత ఉండవలసిందేగాని మొత్తం సమాజం శ్రేయస్సుపైనే అన్నిటికన్నా మిన్నగా దృష్టి ని కేంద్రీకరించాలని ఆయన అన్నారు.

రాజ్యాంగంలో చేయదలచిన మార్పులలో "జాతి వ్యతిరేక కార్యకలాపాలు" అన్నదానికిచ్చిన నిర్వచనం ఎవరినైనా సంకోచపడ్డారు ఉండించే విధంగా ఉన్నదన్న విమర్శ కేవలంకాంగ్రెస్‌పార్టీకి వ్యతిరేకంగా లేవదీసిన దుష్ప్రచారమని ఆయనఅన్నారు.

రాష్ట్ర న్యాయశాఖ మంత్రి శ్రీ ఆనిమ్ పాషా స్వాగతోపన్యాసం చేశారు. రెండు రోజులపాటు జరిగే ఈ సమావేశంలో రాజ్యాంగ సవరణలపైన, పేదలకు ఉచిత న్యాయ సహాయంపైన చర్చలు జరుగుతాయని ఆయన చెప్పారు. రాష్ట్ర రెవిన్యూశాఖామంత్రి శ్రీ వి. నరసారెడ్డి అధ్యక్షత వహించారు.

రాష్ట్ర అడ్వొకేట్ జనరల్ శ్రీ వి. రామకుంద్రారెడ్డి, జాతీయ న్యాయవాదుల సంస్థ ప్రధాన కార్యదర్శి శ్రీ నాయక్ కూడా ప్రసంగించారు.

జైసల్మేర్‌లో పెట్రోల్ లభించే సూచన

జైపూర్, అక్టోబర్ 24 (సమాచార్)

పెట్రోలు, సహజవాయు కమిషన్ ప్రస్తుతం రాజస్థాన్‌లోని జైసల్మేర్ జిల్లా మనవలో పెట్రోలుకోసం తవ్వుతున్న ప్రయోగాత్మకమైన బావిలో పెట్రోల్‌ఉండే సూచనలు కనిపిస్తున్నాయని ప్రాథమికంగా తెలుస్తున్నది. ఇక 4500 మీటర్ల లోతు తవ్వితేగాని ఈ ప్రాంతంలో పెట్రోల్‌ఉన్న సంగతి స్పష్టంగా చెప్పడం సాధ్యం కాదు.

ఈ ప్రయత్నం గత ఏప్రిల్‌లో ప్రారంభమయింది. ఇంతవరకు 3000 మీటర్లు త్రవ్వారు.

అరువైనెలల్లో 10లక్షల టన్నుల సత్రజని దేశంలో ఉత్పత్తి

న్యూఢిల్లీ, అక్టోబర్ 24

ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో 19 లక్షల 50 వేల టన్నుల సత్రజని ఉత్పత్తి చేయాలన్నదే జాతీయలక్ష్యంకాగా, దేశంలో ఎరువుల కర్మాగారాలు ఇప్పటికి 10 లక్షల టన్నుల సత్రజని ఉత్పత్తి చేశాయి. ఈ సంవత్సరంలో 10 లక్షల టన్నులు పూర్తి కావాలనుకున్న నేటికీ కంటే రెండు నెలలు ముందుగానే ఈ ఉత్పత్తి సాధించారు.

1975-76 వ సంవత్సర లక్ష్యం 15 లక్షల టన్నులు కాగా, ఆ సంవత్సరం మొత్తంలో 15 లక్షల 95 వేల టన్నుల సత్రజని ఉత్పత్తిచేసి లక్ష్యాన్ని అధిగమించారు.

గతమూడేళ్ళలోఉక్కుపరిశ్రమ రంగంలో గణనీయ ప్రగతి

హైదరాబాద్, అక్టోబర్ 24 (సమాచార్)

గత మూడేళ్ళలో ఇండియా ఉక్కుపరిశ్రమరంగంలో గణనీయమైన విజయాలను సాధించినదని జాతీయ ఖనిజాభివృద్ధి సంస్థ అధ్యక్షులు శ్రీ ఆర్.సి. బిల్లిమోరియా నిన్న ఇక్కడ చెప్పారు. గత మూడుమాసాలుగా అనేక ఉక్కుకర్మాగారాలు నూటికినూరు శాతం ఉత్పాదక శక్తితో పనిచేశాయని ఆయన తెలిపారు.

శ్రీ బిల్లిమోరియా ఇటీవల భారతఉక్కు సంస్థ అధ్యక్షులుగా నియామకమైనందున నిన్న ఇక్కడ జరిగిన అభినందన సమావేశంలో ప్రసంగిస్తూ ఆయన పైవిధంగా అన్నారు.

ఉక్కు పరిశ్రమరంగంలో గణనీయ ప్రగతి సాధించినప్పటికీ, మన దేశంలో ఉక్కుతలసరి వినియోగం 15 కిలోలు మాత్రమే ఉన్నదనీ, ఈ విషయంలోమనం ప్రపంచంలో 24వ స్థానంలో ఉన్నామని శ్రీ బిల్లిమోరియా చెప్పారు. ఈ శతాబ్దాంతానికి పదున్నరకోట్ల టన్నుల ఉక్కు ఉత్పత్తిఉక్కుశాఖామంత్రి శ్రీ చంద్రజిత్ యాదవ్ లక్ష్యంగా నిర్ణయించినట్లు ఆయన చెప్పారు. మన దేశంలో ఒకవైపు ఉక్కు ఉత్పత్తికి, విదేశీమారక ద్రవ్యాన్నియాదా ఖర్చుపెడుతూ ఇనుము సమృద్ధంగా ఉన్నదని ఆయన తెలిపారు.

జాతీయఖనిజాభివృద్ధి సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ వేణుగోపాలరావు మాట్లాడుతూ ఖనిజసంస్థ యాజమాన్యవ్యవహారాల్లో శ్రీ బిల్లిమోరియా ఒక నూతన దశనుతీసుకువచ్చారని అన్నారు.

కార్మిక సంఘం ప్రతినిధులలో శ్రీ బిల్లిమోరియాఒకప్పుడు పనిచేస్తున్న విషయాన్నికూడా శ్రీ వేణుగోపాలరావు ప్రస్తావించారు.

జాతీయ ఖనిజాభివృద్ధి సంస్థ డైరెక్టర్ శ్రీ ఎం.ఆర్. కృష్ణ వందన సమర్పణ చేశారు.

షాద్‌నగర్‌లో సాహితీజ్యోతి సంస్థ ఏర్పాటు

షాద్‌నగర్, అక్టోబర్ 24

షాద్‌నగర్‌లోని సమాచార కేంద్ర సదస్సులో ఇటీవల స్థానిక యువకులందరు శ్రీ కిజనేపల్లి లక్ష్మీకాంతమ్మ అధ్యక్షతన సమావేశమై "సాహితీ జ్యోతి"అనే సాంస్కృతిక సంస్థను ఏర్పాటుచేశారు. అధ్యక్షులు శ్రీ కె. నిర్మలానాయుడుసింగ్, ఉపాధ్యక్షులు శ్రీ డి. కుమార్, కార్యదర్శి శ్రీ కె.ఆర్. విద్యాసాగర్, సహాయ కార్యదర్శి శ్రీ పి. శంకర్, సాంస్కృతిక కార్యదర్శి శ్రీ ఆర్. రాజేందర్‌సింగ్, కోశాధికారి శ్రీ పి. శ్యాం సుందర్.మరో 15 మంది కార్యవర్గసభ్యులు ఎన్నికైనారు. శ్రీ టి. భాస్కరాచార్య, శ్రీ ఎ. దాదాకృష్ణయ్య, శ్రీ ఎం. జగదీశ్వర్ సలహాదారులుగా ఉంటారు. శ్రీ కె. ఆర్. విద్యాసాగర్ వందన సమర్పణచేశారు.

రెళ్ళల్లో రవాణా చేసే సరుకుల చోరీల తగ్గుదల

న్యూఢిల్లీ, అక్టోబర్ 24 (సమాచార్)

రైళ్ల ద్వారా పంపే సామాను భద్రత విషయంలో రైల్వే రక్షకదళం తీసుకున్న పటిష్ట చర్యల ఫలితంగా దేశంలో రవాణా అవుతున్న సరుకులు, రైల్వేవారి సొంత సామాను దొంగతనాల సంఖ్య 40 శాతం తగ్గింది.

1974 వ సంవత్సరం జూలై నుండి 1975 వ సంవత్సరం జూన్ వరకూఅమ్మకానికి పంపిన సరుకుల విషయంలో 57,884 దొంగతనాలు జరగ్గా, గత సంవత్సరం జూలై మాసంనుండి ఈ ఏడాది జూన్ వరకూ అవి 40,458 కి గగ్గాయి. పోయిన సరుకుల విలువ 1974-75వ సంవత్సరంలో రూ. నాలుగు కోట్ల 24 లక్షలుకాగా 1975-76లో రూ. కోటి 74 లక్షల విలువైన సరుకు మాత్రమే దొంగిలించబడింది.

సాగర ఖనిజాల అన్వేషణకు భూగర్భశాఖతో సమష్టి కార్యక్రమం

పణజీ, అక్టోబర్ 24 (సమాచార్)

జాతీయ సాగర శాస్త్రపరిశోధన సంస్థ డైరెక్టర్ డాక్టర్ ఎస్. జడ్. కాశిం నిన్న భారత భూగర్భశాస్త్ర సర్వేక్షణశాఖ 125వ వార్షికోత్సవాన్ని ప్రారంభిస్తూ, తమసంస్థ భూగర్భ శాస్త్ర సర్వేక్షణ శాఖలో కలిసి, సమగ్ర గర్భంలోని లోహాల అన్వేషణ కార్యక్రమాన్ని త్వరలో ప్రారంభించనున్నదని ప్రకటించారు.

ఖనిజాన్వేషణ కార్యక్రమంలో ఈ రెండు సంస్థల కార్యక్రమాల మధ్య సమన్వయం అత్యధికంగా అవసరమని ఆయన అన్నారు.

ప్రస్తుతం జాతీయ సాగర శాస్త్ర పరిశోధన సంస్థ పెట్రోలు, సహజవాయు కమిషన్ అప్పగించిన ముఖ్యమైన పనులో నిమగ్నమై వుందని అంటూ డాక్టర్ కాశిం ఇంకా ఇలా అన్నారు:

సాగర పరిశోధనకు ఇప్పుడు మామద్దవున్న గదేవణీయంటి పరిశోధనన నౌకలు మరికొన్ని కావాలి. సాగర సంపద పరిశోధనలో, సాగరం పరిశ్రమలకు పెద్ద వనరుగా వుండగలదని ఆశిస్తున్నాను.

భారత భూగర్భసర్వేక్షణశాఖ డైరెక్టర్ శ్రీ ఎం. శ్రీయాఉద్దీన్ ప్రసంగిస్తూ, తమ సంస్థ గోవాలో కొత్త ఇనుప ఖనిజం నిక్షేపాలను కనుగొన్నదనీ, ప్రాథమిక పరిశీలనవల్ల గోవాలో 50 లక్షల టన్నుల బాక్సైట్, 50లక్షల టన్నుల మూసం ఇనుక ఉన్నట్లు తెలిసిందని అన్నారు. గోవాలో మంచి బంకమన్నుకూడ లభిస్తుందని ఆయన తెలిపారు. దేశంలోని ఖనిజ సంపదకు వ్యాపారరీత్యా సముచితంగా పనియోగించుకొనడానికి వీలుగా తమశాఖ భూగర్భ విషయాలను తెలిపే కొత్త మ్యాపును సిద్ధపరుస్తున్నదని ఆయన అన్నారు.

సంగారెడ్డిలోమహిళా క్రీడోత్సవాలు

సంగారెడ్డి, అక్టోబర్ 24

మెదక్‌జిల్లా సంగారెడ్డి పైడియం గ్రౌండ్స్‌లో జిల్లాస్థాయిని గత బుధవారం మహిళల క్రీడోత్సవాలు జరిగాయి. మెదక్ నర్సాపూర్, పటన్‌చెరువు, నారాయణ్‌ఖేడ్ సమితులకు చెందిన సుమారు మంది మహిళలు ఈ ఉత్సవాలలో పాల్గొన్నారు. శ్రీమతి గ్రేస్‌పిటాంగ్‌సన్ ఈ క్రీడోత్సవాలలో పాల్గొన్నారు. జిల్లా విద్యాశాఖాధికారి జిల్లా క్రీడామండలి కార్యదర్శి శ్రీ ఓ. వి. చలపతిరావు ఈ క్రీడోత్సవాలను పర్యవేక్షించారు.

టాఫిక్ భద్రతా వారోత్సవాలు

హైదరాబాద్, అక్టోబర్ 24

జంటనగరాలలో రేపటినుండి 30వ తేదీ వరకూ ట్రాఫిక్ భద్రతా వారోత్సవాలు జరుగుతాయి. ట్రాఫిక్ నిబంధనలు గురించి ప్రజలకు తెలియచెప్పేందుకై ఈ ఉత్సవాలను నిర్వహిస్తున్నారు. వాహనాల డ్రైవర్లు ఇటు తమ ప్రాణాలకూ అటు ప్రజల ప్రాణాలకూ ముప్పు వాటిల్లకుండా జాగ్రత్త వహించి రోడ్డు ప్రమాదాల నివారణకు తోడ్పడేటట్లు వారికి బోధిస్తారు.

ఓలాగ్రామస్థుల శ్రమదానంతో రోడ్డునిర్మాణం

నిర్మల్, అక్టోబర్ 24

నిర్మల్‌తాలూకా ఓలా గ్రామంలో ఇటీవల గ్రామస్థులందరూ శ్రమదానంతో తమ గ్రామం నుండి కుంటాల గ్రామం వరకు మూడు కిలోమీటర్ల రోడ్డువేశారు. శ్రీ గండి శంకర్, శ్రీ చంద్రకాంత్ ప్రభృతులు ఈ కార్యక్రమానికి హాజరైనారు.

రాష్ట్రాల్లో రవాణా చేసే సరుకుల చోరీల తగ్గుదల

న్యూఢిల్లీ, అక్టోబర్ 24 (సమాచార్)

రైళ్ల ద్వారా పంపే సామాను భద్రత విషయంలో రైల్వే రక్షకదళం తీసుకున్న పటిష్ట చర్యల ఫలితంగా దేశంలో రవాణా అవుతున్న సరుకులు, రైల్వేవారి సొంత సామాను దొంగతనాల సంఖ్య 40 శాతం తగ్గింది.

1974 వ సంవత్సరం జూలై నుండి 1975 వ సంవత్సరం జూన్ వరకూఅమ్మకానికి పంపిన సరుకుల విషయంలో 57,884 దొంగతనాలు జరగ్గా, గత సంవత్సరం జూలై మాసంనుండి ఈ ఏడాది జూన్ వరకూ అవి 40,458 కి గగ్గాయి. పోయిన సరుకుల విలువ 1974-75వ సంవత్సరంలో రూ. నాలుగు కోట్ల 24 లక్షలుకాగా 1975-76లో రూ. కోటి 74 లక్షల విలువైన సరుకు మాత్రమే దొంగిలించబడింది.

హువాకు మద్దతుగా భారీ ప్రదర్శనలు

పెకింగ్, అక్టోబర్ 24

చైనా కమ్యూనిస్టుపార్టీ అధ్యక్షునిగా హువాకువా పెంగ్ నియామకంపట్ల,మావో సతి చియాంగ్‌చింగ్ మరి ముగ్గురు తీవ్రవాదుల తిరుగుబాటును అణచివేయడంపట్ల హర్షాన్ని వ్యక్తంచేస్తూ షాంఘై, టియాంజిన్ పట్టణాలలోకూడా ఊరేగింపులు, ప్రదర్శనలు జరిగినట్లు నేడు పెకింగ్ రేడియో వెల్లడించింది.

ఈ నెల 16 నుండి షాంఘైలో ప్రదర్శనలు, ఊరేగింపులు జరుగుతున్నట్లు ఆరేడియో పేర్కొన్నది. నిన్న షాంఘైలో జరిగిన ప్రదర్శనలో కోటి ఐదు లక్షల మంది పాల్గొన్నట్లు వెల్లడించింది.

చేతయారీ సరుకులకు విదేశాల్లో గిరాకీ

న్యూఢిల్లీ, అక్టోబర్ 24

భారతదేశంలో తయారైన ఇంజనీరింగు సరుకులు, చేతయారీ వస్తువులు, ప్లాస్టిక్కు విదేశాలలో ముఖ్యంగా అమెరికా, కెనడా, స్పెయిన్, బెల్జియం, చిలీ, అర్జెంటైనాల్లో గిరాకీ బాగా పెరిగింది.

ఇటీవల న్యూయార్కులో జరిగిన కొనుగోలు అమ్మకందార్ల సమావేశంలో, వైదేశాలవారు 15 మిలియను డాలర్ల సరుకులకు ఆర్డర్లిచ్చారు. ముఖ్యంగా చేతయారీ వస్తువులకు సంబంధించిన ఆర్డర్లు బాగా ఎక్కువగా వున్నాయి. ఈ సమావేశం సందర్భంగా, భారతదేశంలో తయారైన వివిధ రకాల సరుకుల ప్రదర్శనం ఏర్పాటు చేశారు. ఇంజనీరింగు సరుకులు, రేయాను, పిచీకీయులను బాగా తేయడం ఈ మహాసభల అధ్యక్షుడు శ్రీ ఎం. శ్రీయాఉద్దీన్ ప్రసంగిస్తూ, తమ సంస్థ గోవాలో కొత్త ఇనుప ఖనిజం నిక్షేపాలను కనుగొన్నదనీ, ప్రాథమిక పరిశీలనవల్ల గోవాలో 50 లక్షల టన్నుల బాక్సైట్, 50లక్షల టన్నుల మూసం ఇనుక ఉన్నట్లు తెలిసిందని అన్నారు. గోవాలో మంచి బంకమన్నుకూడ లభిస్తుందని

శాకాహార మహాసభ

సింగపూర్, అక్టోబర్ 24 (సమాచార్)

వచ్చే సంవత్సరం నవంబర్ 19వ తేదీ నుండి డిసెంబర్ 9వ తేదీ వరకు భారతదేశంలోని నాలుగు నగరాలు న్యూఢిల్లీ, కలకత్తా, బొంబాయి, మద్రాసులలో జరిగే 24వ శాకాహారుల కాంగ్రెస్ మహాసభకు దాదాపు 1000 మంది విదేశ ప్రతినిధులు రావచ్చునని ఇద్దరు శాకాహార కాంగ్రెస్ నాయకులు డాక్టర్ ఎం. శంగారా, శ్రీ జయంతీలాల్ మాస్‌కర్ తెలిపారు.

శాకాహార కాంగ్రెస్ లక్ష్యాల ప్రచారం కోసం, మహాసభకు ప్రతినిధులను ఆహ్వానించడంకోసం, వీరు విదేశ పర్యటన చేస్తున్నారు.

ఒక్క ఆస్ట్రేలియాయే వందమంది ప్రతినిధులను పంపడానికి ఒప్పుకుందని వారన్నారు.

శాకాహారంవల్ల కలిగే ప్రయోజనాలను ప్రజలకు వివరించడం, వివిధ జీవకారుణ్య సంఘాలద్వారా ఈ ఉద్యమాన్ని ప్రోత్సహించి తేయడం ఈ మహాసభల ఉద్దేశం.

సంగారెడ్డిలోమహిళా క్రీడోత్సవాలు

సంగారెడ్డి, అక్టోబర్ 24

మెదక్‌జిల్లా సంగారెడ్డి పైడియం గ్రౌండ్స్‌లో జిల్లాస్థాయిని గత బుధవారం మహిళల క్రీడోత్సవాలు జరిగాయి. మెదక్ నర్సాపూర్, పటన్‌చెరువు, నారాయణ్‌ఖేడ్ సమితులకు చెందిన సుమారు మంది మహిళలు ఈ ఉత్సవాలలో పాల్గొన్నారు. శ్రీమతి గ్రేస్‌పిటాంగ్‌సన్ ఈ క్రీడోత్సవాలలో పాల్గొన్నారు. జిల్లా విద్యాశాఖాధికారి జిల్లా క్రీడామండలి కార్యదర్శి శ్రీ ఓ. వి. చలపతిరావు ఈ క్రీడోత్సవాలను పర్యవేక్షించారు.

ఆకాశవాణి

మంగళవారం 26-10-76

హైదరాబాద్-ఎ

ఉదయం 6-10 భక్తిరంజని తరంగాలు 8-25 శ్రీకాకుళంజిల్లా సమాచారలేఖ ఉదయం 8-30 కు తిరిగి సాయంత్రం 5-45 కు పి. కుప్పుస్వామి; వయొలిన్ రాత్రి 8-00 మాల నాటకం-రచన: ఎమ్.సి.వి. శాస్త్రి 8-30 కవిగోష్ఠి 8-45 కుటుంబ సంక్షేమ కార్యక్రమాల్లో వివిధ సంస్థల పాత్ర: చర్చ పాల్గొనువారు సులోచనా నరోత్తమరెడ్డి, జి. కృష్ణప్రభు టి. రామసుబ్బారెడ్డి 9-45 రాగం తానం పల్లవి, అన్నవరపు రామస్వామి వయొలిన్.

హైదరాబాద్-బి

ఉదయం 9-05 కు తిరిగి రాత్రి 9-00కు నిజాంవాదన్ రాత్రి 8-25 డి. వి. వలూస్కర్: గానం.

యువవాణి

ఉదయం 7-50 రేడియోకళాల తెలుగు సాహిత్యంలో గిరిజనులు, ఎమ్. రాజారావు ప్రసంగం సాయంత్రం 5-30 బరోంతెజవాబ్ పిల్చినానే 7-05 పంగల తెర జవహర్ లాల్‌నెహ్రూపై నిర్మించిన సమర్పణ. చిత్రసీమ కొత్త చెలిగు.

విజయవాడ

హనుమాన్ చాలీసా 7-30 లయవిన్యాసం ఈపని రామయ్య; డోలు, ఉదయం 8-30 కు తిరిగి మధ్యాహ్నం 12-05 కు మహేంద్రవాడ కాపేశ్వరరావు వయొలిన్ మధ్యాహ్నం 1-30 వనితావాణి జనస్య శాస్త్ర విశేషాలు ఎ. విజయలక్ష్మి ప్రసంగం పల్లెటూరికాలనపదచిత్రం పి. కృష్ణకుమారి ఆకయాలు-పర్వలితాలు. ఎస్. పద్మజా నిర్మల 6-30 యువవాణి వరకట్నం ఎం. వి. రమణ మూన్ కవిత, మంచిని పెంచిన మనుషులు-ఎమ్. ఇందిరా రమణ తదానిక ప్రస్తుత కాలములో బుద్ధుని ప్రబోధాల అవశ్యకత-కె. జనపేశ్వరరావు ప్రసంగం 9-15 స్పాట్ రైట్.

మణిమాల

మధ్యాహ్నం 12 గంటలకు మణిమాల కార్యక్రమంలో ఎమ్.ఎ. బాలసుబ్రహ్మణ్యం పాడిన పాటలు.

వెల్దండ యువజన కాంగ్రెస్ కమిటీ

కల్వకుర్తి, అక్టోబర్ 24

మహబూబ్‌నగర్ జిల్లా కల్వకుర్తి తాలూకా, వెల్దండ గ్రామ యువజన కాంగ్రెస్ కమిటీ ఈ క్రింది వారితో ఏర్పాటయింది.

అధ్యక్షులు శ్రీ పై. కృష్ణారెడ్డి కార్యదర్శులు శ్రీ టి. వెంకటయ్య, ఇ. రాములు కోశాధికారి శ్రీ వి. వజ్ర లింగం.

జైసల్మేర్‌లో పెట్రోల్ లభించే సూచన

జైపూర్, అక్టోబర్ 24 (సమాచార్)

పెట్రోలు, సహజవాయు కమిషన్ ప్రస్తుతం రాజస్థాన్‌లోని జైసల్మేర్ జిల్లా మనవలో పెట్రోలుకోసం తవ్వుతున్న ప్రయోగాత్మకమైన బావిలో పెట్రోల్‌ఉండే సూచనలు కనిపిస్తున్నాయని ప్రాథమికంగా తెలుస్తున్నది. ఇక 4500 మీటర్ల లోతు తవ్వితేగాని ఈ ప్రాంతంలో పెట్రోల్‌ఉన్న సంగతి స్పష్టంగా చెప్పడం సాధ్యం కాదు.

ఈ ప్రయత్నం గత ఏప్రిల్‌లో ప్రారంభమయింది. ఇంతవరకు 3000 మీటర్లు త్రవ్వారు.

నవంబరు 8 నుండి జవాహర్‌లాల్ వారోత్సవాలు

న్యూఢిల్లీ, అక్టోబర్ 24 (సమాచార్)

స్వర్గీయ జవాహర్‌లాల్ నెహ్రూ గౌరవార్థం నవంబర్ రెండవవారాన్ని "నవ భారత నిర్మాణ వారోత్సవంగా" జరపడానికి అఖిలభారత కాంగ్రెస్‌సంఘం కేంద్ర ప్రచారకమిటీ నిర్ణయించింది.

ప్రచారకమిటీ ప్రధానకార్యదర్శి శ్రీ యశ్‌పాల్‌కపూర్ పైవివరాలను ఇక్కడ ప్రకటించారు.

నవంబర్ 8న శాస్త్ర సాంకేతిక దినోత్సవంగాను, 9న ఆర్థిక ప్రణాళిక, జాతీయ పునర్నిర్మాణ దినోత్సవంగాను 10 న అలీనోద్యమ దినోత్సవంగాను, 11న సత్యోల్లంఘన దినోత్సవంగాను 12న సోవలిజం దినోత్సవంగాను, 13న సాంస్కృతిక దినోత్సవంగాను,14న బాలల దినోత్సవంగాను పాటిస్తారు.

నవంబర్ 19న ప్రధాని శ్రీమతిఇందిరా గాంధీ జన్మదినోత్సవం సందర్భంగా ప్రజా సమీకరణ వారోత్సవం ప్రారంభమవుతుంది. 19 నుండి 25 వరకు ఆర్థిక స్వాతంత్ర్యం జాతీయసమైక్యతా కుటుంబ నియంత్రణ యువజన ప్రదర్శనలు విద్యార్థులు-ఉపాధ్యాయుల ప్రదర్శనలు. పారిశ్రామిక కార్మికుల ప్రదర్శన దినోత్సవాలు జరుగుతాయని శ్రీ యశ్‌పాల్‌కపూర్ ప్రకటించారు.

వెట్టిచాకిరినుండి హరిజన యువకుని విముక్తి

అనంతపురం, అక్టోబర్ 24 (సమాచార్)

నాలుగేళ్ళనుండి ఒక భూస్వామివద్ద వెట్టిచాకిరీ చేస్తున్న హరిజన యువకుడిని ఇటీవల అధికారులు వెట్టిచాకిరినుండి విముక్తిచేశారు.

ఇద్దరు హరిజనసోదరులు ఈభూస్వామి నుండి 700 రూపాయలు అప్పుగా తీసుకుని అవి తీరేవరకూ ఒకరు పనిచేయడానికి అంగీకారం తుదిరే, ఒప్పందంపై సంతకాలు చేశారు. ఈ పత్రాన్ని అధికారులు కూడా ఇప్పుడు స్వాధీనపరచుకున్నారు.

ఈ హరిజన యువకుడిని భూస్వామి పలు విధాలుగా చిత్రహింసలకు గురిచేసినట్లు తెలుస్తున్నది. ఒక సంవత్సరంలో ఈయువకుడిని చెట్టుకుకట్టి తీవ్రంగా కొట్టారు. ఈ యువకుని తల్లి సమీపానికి వెళ్ళడంతో అతనిపిడిచి పెట్టారు. అతడు వాత చికిత్సకోసం అనంతపురం ఆస్పత్రిలో చేర్చారు.

ఈ విషయమై జిల్లాకలెక్టర్‌కు విన్నవించారు. కలెక్టర్ వెంటనే వర్తమానమును ఈయువకుడిని వెట్టిచాకిరినుండి విముక్తి కావించారు.

కీటకనాశని
జోలోన్ ఉపయోగించండి
చాలా మంచి ప్రత్తిని పండించండి
జోలోన్
అన్ని రకాల క్రిమికీటకాలనూ నాశనం చేస్తుంది
వోల్టాస్ లిమిటెడ్
కేవలం లీటర్ ఒకటికి రూ. 66!
(ఒక లీ

కరీంనగర్ జిల్లాలో లక్ష ఆపరేషన్లు చేయాలని దీక్ష

వేములవాడ, అక్టోబర్ 24

కుటుంబనియంత్రణ శస్త్ర చికిత్సలలో రాష్ట్రంలో అగ్రస్థానం పొందిన కరీంనగర్ జిల్లా లక్ష కుటుంబనియంత్రణ శస్త్ర చికిత్సలు జరిపి దేశంలో ప్రథమస్థానం పొందాలని అందుకు జిల్లా యువజన కాంగ్రెస్ కార్యకర్తలు దీక్షవహించి నిర్విరామ కృషి జరపాల్సిందని పార్లమెంట్ సభ్యులు, కేంద్ర యువజన కాంగ్రెస్ సలహా సంఘ సభ్యులు శ్రీ ఎం. సత్యనారాయణరావు సిరిసిల్ల యువజనకాంగ్రెస్ కార్యాలయానికి ప్రారంభోత్సవంచేస్తూ అన్నారు.

నిరక్షరాస్యతను అంటరానితనాన్ని నిర్మూలించడానికి, దేశప్రగతి సాధించడానికి విశేషదాలను విస్మరించి ఐక్యంగా కృషిచేయవలసినదిగానూ ఆయన హితవు చెప్పారు.

అంతకుముందు ఎం. పి. శ్రీ సత్యనారాయణరావును, జిల్లా యువజన కాంగ్రెస్ సెక్రటరీ శ్రీ సీతాపతిరావును, సిరిసిల్ల బ్లాక్ యూత్ కాంగ్రెస్ ప్రసిడెంట్ శ్రీ ఆనందరావును, వందలాది మంది కార్యకర్తలు, ప్రజలు సిరిసిల్ల పట్టణవీధుల గుండా ఊరేగించారు.

సభాప్రారంభం ముందు మంత్రి శ్రీ వెంకటరామరెడ్డి, కవిసమ్రాట్ శ్రీ విశ్వనాథల మృతికి సంతాప సూచకంగా మౌనం పాటించారు.

సిరిసిల్ల సమితి యూత్‌కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ ఆనందరావు ఆహూతులకు స్వాగతం పలుకుతూ దేశంలో యువశక్తి అరాజకవాదుల చేతుల్లోకిపోయి దుర్వినియోగమవుతుందని పేర్కొంటూ అందుకు ఉదాహరణగా గుజరాత్, బీహార్ ఆంధ్ర, తెలంగాణా ఉద్యమాలను పేర్కొన్నారు.

యువశక్తిని మంచి కార్యక్రమాలకు వినియోగించడానికి సంజయ్‌గాంధీ చేస్తున్న కృషిని ఆయన ప్రశంసించారు.

సిరిసిల్ల సమితి మాజీ అధ్యక్షులు శ్రీ వి. వెంకటరెడ్డి మాట్లాడుతూ అభ్యుదయ సంస్కరణల అమలుకు రాజ్యాంగ పట్టులో మార్పులు తేవడానికి జరుగుతున్న యత్నాలను హర్షించారు.

వేములవాడ సమితి కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ సి.హెచ్. భగవంతరావు మాట్లాడుతూ కార్యకర్తలు ప్రజల్లోకి చొచ్చుకుపోయి, వారి సంక్షేమ కార్యక్రమాలను నేపట్టాలని, తులసిర్మాలనకు కృషిచేయాలని ఉద్బోధించారు.

కరీంనగర్‌జిల్లా యూత్‌కాంగ్రెస్ కార్యదర్శి శ్రీ రమాపతిరావు మాట్లాడుతూ కుటుంబనియంత్రణ, ఉద్యమంలో సిరిసిల్ల తాలూకా ముందంజవేయడానికి యూత్ కాంగ్రెస్ కార్యకర్తలు కృషి చేయాలన్నారు.

సిరిసిల్ల సర్పంచ్ శ్రీ మర్రిశంకరయ్య మాట్లాడుతూ గ్రామ గ్రామాన యూత్ కాంగ్రెస్ కమిటీలను ఏర్పరచాలని అభ్యర్థించారు.

అధ్యక్షత వహించిన సిరిపల్లి శాసన సభ్యులు శ్రీ కె. నర్సింగరావు మాట్లాడుతూ సంజయ్‌గాంధీ నాయకత్వంలో యువకులలో నూతనోత్సాహం కలిగిందని, యూత్‌కాంగ్రెసులోనత్వరైట్స్, ఆర్.ఎస్.ఎస్.వంటి అనాచక శక్తులు ప్రవేశించకుండా జాగ్రత్త వహించాలని కోరారు.

శ్రీ సి. హెచ్. రాజలింగం యూత్ కాంగ్రెస్ కర్తవ్యంగూర్చి, కుటుంబనియంత్రణ ప్రాధాన్యత గూర్చి గీతాలాపన చేశారు.

కరీంనగర్ పట్టణ యూత్‌కాంగ్రెస్ సెక్రటరీ శ్రీ రామస్వామి, శ్రీ ఎం. బుచ్చిరెడ్డి, సిరిసిల్ల యూత్ కాంగ్రెస్ సెక్రటరీ శ్రీ మృత్యుంజయం, శ్రీ సర్పంచారెడ్డి తదితరులు కూడా ప్రసంగించారు.

శ్రీ యస్. వెంకటరెడ్డి వందన స్థమర్పణ చేశారు.

సీజను వందంగా సహకార చక్కెర ఫ్యాక్టరీలో పని

(ఆంధ్రభూమి విలేకరి)

నిజామాబాద్, అక్టోబర్ 24

అనుకూల వాతావరణంవల్లను, నిజాంసాగర్‌లో నీళ్లు కొద్దిగా వుండడంవల్లను నిజామాబాద్ సహకార చక్కెర ఫ్యాక్టరీ ఈసారి కొంచెం ముందుగానే నవంబర్ 4వ తేదీనుండే చెరకు ఆడడం ప్రారంభిస్తుందని, వాటాదార్ల సర్వసభ్యసమావేశం నవంబర్ 9న జరుగుతుందని. ఈ నెల 16వ తేదీన అధికారం స్వీకరించిన సర్వస్ ఇంచార్జి శ్రీ జి. సత్యనారాయణ తెలిపారు.

శ్రీ సత్యనారాయణ ఆముదాలవలస, గోవాడ, భీమసింహ, కాందవలలోని సహకార చక్కెర ఫ్యాక్టరీలలో పొందిన అనుభవాలను పురస్కరించుకొని, చక్కెర పరిశ్రమశాఖామంత్రి శ్రీ నరసప్ప సహకార శాఖ జాయింట్ రిజిస్ట్రారు అయిన ఆయనను నిజామాబాద్ సహకార చక్కెర ఫ్యాక్టరీలో నియమించారు. శ్రీ సత్యనారాయణ మిషనింగ్ మిల్లులోను పనిచేసిన అనుభవంతో నిర్వహణలోను, ఉద్యోగుల మధ్య సామరస్యం సాధించడం వ్యక్తిగతంగా, ఈ ఫ్యాక్టరీని తక్కువగా నడుపుతారు.

సహకార శాఖలో 28 సంవత్సరాల అనుభవం వున్న ఆయనను తమ సంస్థ సర్వాధికారిగా నియమించుకుని చక్కెర ఫ్యాక్టరీ ఉద్యోగులు, చెరకు ఉత్పత్తిదారులు చాలా సంతోషిస్తూ పైన పేర్కొన్న నూతన నేతనే ఆదేశించారు.

ఈ ఫ్యాక్టరీని లాభసాటిగా నడుపుతుందని ఆశిస్తున్నారు.

కాండూరు జూనియర్ కళాశాలలో సైన్స్‌క్లబ్

కాండూరు, అక్టోబర్ 24

కాండూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల సైన్స్‌క్లబ్‌కు ఇటీవల డాక్టర్ ఎం. వి. ప్రభాకర్ ప్రారంభోత్సవం చేశారు. కళాశాల ప్రిన్సిపల్ కుమారిరమిస్సా తన కార్యక్రమానికి అధ్యక్షత వహించారు.

సరికొత్త ఆదర్శం

గుల్బర్గా, అక్టోబర్ 24 (సమాచార్)

ఇక్కడి మోచీ పనిచేస్తున్న శంకర్‌భీకాజీ స్వయంఉపాధికల్పనలో ఇతరులకు ఉదాహరణ ప్రాయుడుగా నిలిచారు.

ఓకాజీ వయస్సు 44 సంవత్సరాలు. మోచీ వృత్తిలో 27 సంవత్సరాలుగా వున్నారు. 1972లో హైదరాబాద్ స్టేట్‌బ్యాంక్‌నుండి 200 రూపాయలు అప్పుతీసుకొన్నారు. రెండు సంవత్సరాలలో 600 రూపాయల లాభం గడించారు. తర్వాత మరికొంత పెట్టుబడులు అప్పుతీసుకొని వ్యాపారంలో పైకివచ్చారు.

ఇప్పుడు భీకాజీకి నాలుగు యంత్రాలున్న చక్కని స్వంత పాదరక్షల దుకాణంవుంది. అప్పంతా చెల్లించివేశారు. ముడిసరుకులు కొనడానికి అతనివద్ద కావలసినంత డబ్బువుంది.

నేను ఇక్కడ కొత్త సూపర్ మార్కెట్ నిర్మించాలనుకున్నాను. వ్యాపారరంగంలో విజయవంతుడైన భీకాజీని ఎంపిక చేశాను.

పచ్చే నెల 6 నుండి వినియోగదారుల మహాసభ

నూరత్, అక్టోబర్ 24

వస్తువులు కొనుగోలుచేసేటప్పుడు అధిక లాభం, కల్తీ, తప్పుడు తూకం వంటి మోసాలు జరుగకుండా వినియోగదారులకు రక్షణ కల్పించే విషయాలపై చర్చలు జరుపడానికై వచ్చే నెల ఆరవ తేదీనుండి రెండు రోజులు గుజరాత్ రాష్ట్రంలోని నూరత్ పట్టణంలో అఖిలభారత వినియోగదారుల మహాసభ జరుగుతుంది. వినియోగదారుల ఉద్యమం ప్రభుత్వం పంపిణీ వ్యవస్థ, వినియోగదారుల సంస్థల కార్యక్రమాల గురించి ఈ సభలో చర్చిస్తారు.

ఎన్నికలు జరిపిన తర్వాత రాజ్యాంగం సవరించాలి

అశోక మెహతా సూచన

న్యూఢిల్లీ, అక్టోబర్ 24 (సమాచార్)

రాజ్యాంగాన్ని సవరించడానికి తొందర పడకుండా ఎన్నికలు జరిగేదాకా ఎదురు చూడడం మంచిదని ప్రతిపక్ష కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ అశోక్ మెహతా సూచించారు.

రాజ్యాంగాన్ని సరికొత్తగా రచించడానికి రాజ్యాంగ సభ ఏర్పాటు చేయాలని కొన్ని రాష్ట్రాలలో శాసనసభ, కాంగ్రెసు పార్టీలు చేసిన అభ్యర్థన గురించి వ్యాఖ్యానిస్తూ 44 వ సవరణ చెల్లుబాటును న్యాయస్థానాలలో సవాల్ చేయవచ్చుననే భయం ఎల్లలో లేక మరికొన్నితీవ్రమైనమార్పులు తీసుకురావాలనే ఉద్దేశంతోనో కొత్త ప్రతిపాదనను లేవదీసినట్లున్నదని శ్రీ మెహతా అన్నారు.

రాజ్యాంగ నిర్మాణానికి అవసరమైన అధికారాలుకూడా ప్రజలచేత నిర్మించే కొత్త రాజ్యాంగం కావాలా వద్దా నిర్ణయించవలసింది ప్రజలేనని కొత్త రాజ్యాంగం కావాలంటే దాని మౌలిక స్వరూప మేమి టంగా ఉండాలో నిర్ణయించవలసింది కూడా ప్రజలేనని శ్రీ అశోక్ మెహతా అన్నారు.

అవసర అధికారాలతో రాజ్యాంగ రచనకు సంస్థను ఏర్పరచే అధికారం ప్రజలకే గలదని శ్రీ అశోక్ మెహతా స్పష్టం చేశారు.

ప్రభుత్వం సంగతి అలా ఉంచి, పార్లమెంటుగాని మరేవ్యక్తిగాని ప్రజలకు గల ఈ అధికారాన్ని స్వాధీనం చేసుకోవడానికి వీల్లేదని ఆయన అన్నారు.

మంత్రి కేశవులు జగిత్యాల లైబ్రరీ సందర్శన

జగిత్యాల, అక్టోబర్ 24

కరీంనగరం జిల్లా గ్రంథాలయ సంస్థ ఆధ్వర్యంలో జగిత్యాల కళాగ్రంథాలయమును చేనేతశాఖ మంత్రి శ్రీ కె. వి. కేశవులు గతగురువారం సందర్శించారు. జిల్లా గ్రంథాలయ చైర్మన్ శ్రీ వి. వెంకటరామారావు, గ్రంథపాలకుడు శ్రీ జి. రాజమనోహర్ మంత్రికి స్వాగతం చెప్పారు. కళా గ్రంథాలయ నిర్వహణకు జగిత్యాల లాంటి పట్టణంలో నిర్వహించవలసిన స్థాయిలో భవనసౌకర్యం లేనందున పాఠకుల అవసరము తీరుటలేదని, పురపాలక సంఘ అధీనంలోగల భూమిని ఇచ్చిన భవన నిర్మాణము చేయవచ్చునని తెలుపుతూ, గ్రంథాలయ నిర్వహణలోని సాధకబాధకములను వివరించారు. భవన నిర్మాణం కొరకు తగిన వసతిగల భూమిని ఇప్పించుటకు కృషిచేసి సహకరించవలసిన మంత్రి కేశవులు హామీ ఇచ్చారు. గ్రంథాలయములోగల పుస్తకములను, పత్రికలను పరిశీలించి, ఇతరు వసతులను మంత్రి వివరముగా పరిశీలించారు.

మేడ్చల్ యువజన కాంగ్రెస్ సంతాప సభ

మేడ్చల్: రాష్ట్ర పశుసంవర్ధక శాఖ మంత్రి శ్రీ ఎస్. వెంకటరామారెడ్డి మృతికి సంతాపంగా మేడ్చల్‌లో యువజన కాంగ్రెస్ కమిటీ ఒక సంతాపసభ ఏర్పాటు చేసింది. కమిటీ అధ్యక్షులు శ్రీ ఎస్. జైకిషన్ రావు అధ్యక్షత వహించారు. స్వర్గీయ వెంకటరామారెడ్డి దేశానికి ప్రజలకు చేసిన సేవలను వివరించారు. ఆయన ఆత్మశాంతికి సభ రెండునిముషాలు మౌనం పాటించింది.

ఒరిస్సా ప్రభుత్వ ప్రతినిధులతో వావిలాల చర్చ

హైదరాబాద్, అక్టోబర్ 24

ఆంధ్రప్రదేశ్ అధికారభాషా కమిషన్ అధ్యక్షులు శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య తక్కిన సభ్యులు శ్రీయుతులు కవిధంపాటి సత్యనారాయణ, ఎస్.టి.పి.పి. కూర్మారావులు, కమిషన్ కార్యదర్శి శ్రీ జి. రామకృష్ణరావు ఇటీవల భువనేశ్వర్‌లో ఒరిస్సా ప్రభుత్వాధికారులతో అధికారభాషా సమస్యను గురించి చర్చ జరిపారు.

ఆ రాష్ట్రంలో ఒరిసాను అధికారభాషగా చేయడంలో తలెత్తిన ఆటంకాలను సంబంధించిన వివరాలను గురించిన వివరాలను వారు సేకరించారు. చట్టాల అనువాదం, కోర్టు, హైస్కూలు వంటి ఒరియాత్తరైట్లు తదితర అధికారభాషను వినియోగించిన అధికారులు మరియు సిబ్బంది తైపిస్టులకు శిక్షణ ఇస్తున్నగురించి వివరించారు.

శ్రీ చర్చలలో ఒరిస్సా ప్రభుత్వం పక్షాన శ్రీ యు. లు. ఎల్. మహాపాత్ర (న్యాయశాఖ కార్యదర్శి) పి.సి. మిశ్ర (న్యాయశాఖ డిప్యూటీ కార్యదర్శి) ఎల్. సాయిన్ (పి. అండ్ ఎస్. శాఖ డిప్యూటీ కార్యదర్శి) డి.పి. పట్నాయక్ (పి.యం.ఎస్ శాఖ అండర్ సెక్రటరీ) మొదలయినవారు పాల్గొన్నారు.

తర్వాత కమిషన్ ప్రభుత్వం అడిషనల్ శ్రీ అశోక్‌కుమార్ (బి.సి.ఎస్.) చర్చలు జరిపారు.

ప్రభుత్వ సలహాదారు శ్రీ ఎ. ఎం. దాల్, చర్చలు జరిపారు.

కరీంనగర్ జిల్లా రైతులకు 4 కోట్ల రుణాల మంజూరీ

జగిత్యాల, అక్టోబర్ 24

జగిత్యాల తాలూకా చెల్గల్ గ్రామంలోని ప్రాథమిక అభివృద్ధి ప్రణాళిక క్షేత్రంలో ఇటీవల కర్షక దినోత్సవం జరిగినది. కరీంనగర్ జిల్లా కలెక్టర్ శ్రీ జి. సి. రావు మాట్లాడుతూ రైతులకు సహకార రుణాలు ఇవ్వడానికై నాలుగుకోట్ల రూపాయలు మంజూరయినదని దానిలోనుగం నగిరు రూపాయలో మిగిలిన సగం ఎకువు రుణితగా రూపేణాఇస్తారని ఈ సహాయాన్ని రైతులు సద్వినియోగించుకోవాలని సూచన చేశారు.

ప్రదర్శన క్షేత్రం డిప్యూటీ డైరెక్టర్ శ్రీ వెంకటేశ్వరరావు అతిథులకు స్వాగతం చెప్పారు. అడిషనల్ డైరెక్టర్ శ్రీ పుట్టా శ్రీరామరావు వందన సమర్పణ చేశారు.

సత్ఫలితాలను సాధిస్తున్న డాక్యుమెంటరీ చిత్రాలు

న్యూఢిల్లీ, అక్టోబరు 24 (సమాచార్)

అభివృద్ధి కార్యక్రమాలలో ప్రజలను పాల్గొనేటట్లు చేయడమే లక్ష్యంగా 20 డాక్యుమెంటరీ చిత్రాలను (ఫిల్మ్-20) నిర్మించడానికి ఇటీవల 20 మంది ప్రముఖ డాక్యుమెంటరీ నిర్మాతలు చేపట్టిన నూతన ప్రయోగం ప్రోత్సాహకరమైన ఫలితాలను ఇస్తున్నది.

చెట్టెడాకిరీ రద్దు ప్రభావం, యూనియన్ సర్వీసులలో కార్మిక భాగస్వామ్యం వల్ల ఒనగూడే ప్రయోజనాలు, యువశక్తి వంటి సామిక ఆర్థిక సంస్కరణలకు సంబంధించిన వివిధ జాతీయ ప్రాధాన్యత గల అంశాలపై నిర్మించ బడుతున్న ఈ డాక్యుమెంటరీలను ఏడాదికి ఒకటి చొప్పున నిర్మించ చేయడానికి సంకల్పించారు.

ఈ ఫిల్మ్-20 లో తొలి చిత్రంగా 'ట్రేడ్'ను అక్టోబర్ 1వ తేదీన విడుదల చేశారు. స్వదేశీయమం, అక్రమరవాణా వస్తువుల వాడకాన్ని ఈ ఉద్యమం ఏ విధంగా అరికట్టగలదో ఈ చిత్రంలో చూపించారు.

'భారతీయుడిగా ఉండి, భారతీయ వస్తువులనే కొనుగోలు చెయ్యి' అన్నదే ఈ చిత్రంలోని కథాంశం.

'యాజమాన్యంలో కార్మికుల భాగస్వామ్యం' చిత్రాన్ని అక్టోబరు 15న విడుదల చేశారు. వివిధ అంశాలపైన మరో 12 చిత్రాలు నిర్మాణదశలో ఉన్నాయి. ప్రతి నెల 1వ తేదీన ఒకటి 15వ తేదీన ఒకటి ఈ చిత్రాలు విడుదల కాగలవని భావిస్తున్నారు.

చెట్టెడాకిరీ, యువశక్తి ఉన్నత విద్య, వ్యవసాయ, పట్టణ భూములపై పరిమితి, గ్రామీణ రుణ విముక్తి వంటి అంశాలు కథావస్తువులుగా గల డాక్యుమెంటరీలు నిర్మాణంలో ఉన్నాయి.

ఈ చిత్రాల నిర్మాణంలో నిర్మాతలు ఒక కొత్త పంథాను అనుసరిస్తున్నారు. వీటిని చిత్రీకరించడానికి, స్టూడియోలు గాని, రంగస్థలాలుగాని ఉండవు. ప్రజల జీవన విధానాన్ని యథాతథంగా చిత్రీకరించడానికి నిర్మాతలే తమ సరంజామాలో ప్రజల వద్దకు వెళ్ళి సహజ పరిసరాల్లో ఈ డాక్యుమెంటరీ చిత్రాలను నిర్మిస్తున్నారు.

వాస్తవ చిత్రీకరణ కోసం ఒక నిర్మాత తన యువ కళాకారుల బృందంతో ఢిల్లీలోని ఒక వ్యభిచార గృహానికి వెళ్ళి, వీడియో త్రాగి, రంగస్థలాలలోని మనిషి తేలి ఉన్న సమయంలో అక్కడివేశ్యలను ఇంటర్వ్యూ చేస్తారు. మనుగడ తిరిగి ఆ యింటికి వెళ్ళిన నిర్మాత బృందానికి గత రాత్రి దృశ్యమంతా ఒక కలలాగ కన్పిస్తుంది. ఒక యువతిని లూధియానా జిల్లాలోని ఒక గ్రామం నుండి అపహరించుకు వచ్చి ఈ వ్యాపారంలోనికి దింపుతారు. అతడు వారి యువతిని ఈ దూపం నుండి విముక్తి లభిస్తుంది. చెట్టెడాకిరీకి ఈ కథను వస్తువుగా తీసుకుని చిత్రంగా నిర్మిస్తున్నారు.

ప్రజాసంక్షేమానికి ఉద్దేశించిన వివిధ శాసనాలు అమలుజరుగుతున్నవి లేదను పరిశీలించడానికి మరో బృందం మారుమూల గిరిజన ప్రాంతాలకు వెళ్ళింది.

త్రాగునీరు వసతికి దాదాపైన తన తండ్రిని స్కూలుఖర్చుకోసం చెయ్యిఇవ్వ వలసిందిగా ఒక యువకుడు అనుగుడాడు. ఈ ఇతివృత్తాన్ని కథాంశంగా తీసుకుని 'యువశక్తి' డాక్యుమెంటరీ చిత్రాన్ని నిర్మిస్తున్నారు.

ఈచిత్రాల నిర్మాణానికి సమాచార, ప్రసార మంత్రిత్వశాఖ సహాయ సహకారాలను అందిస్తున్నది. అంటే ఈ పథకం అమలు విషయంలో కొన్ని ఇబ్బందులు కూడా ఎదురౌతున్నాయి. ఈచిత్రాలు ప్రదర్శనకాలం 15 నుండి 20 నిముషాలుండటం వల్లనే వాటిని ప్రదర్శించడానికి సినిమా థియేటర్ల యజమానులు కొందరు సిద్ధపడ్డారు. కొన్ని సందర్భాలలో జరగాల్సిన ప్రదర్శనను ఆపివేస్తున్నారు. అందువల్ల ఈ చిత్రాల ప్రదర్శన ప్రాముఖ్యతను నొక్కి చెబుతూ, వీటిని సరిగా ప్రదర్శించేలా చూడవలసిందిగా కోరుతూ సమాచార, ప్రసారమంత్రిత్వశాఖ రాష్ట్రప్రభుత్వాలకు లేఖలు వ్రాసింది.

ఒక్క ఫిల్మ్‌డివిజన్ చిత్రాలనేకాకుండా ప్రైవేటు డాక్యుమెంటరీ చిత్ర నిర్మాతలను కూడా ప్రోత్సహించడం కేంద్ర సమాచార శాఖ విధానమని అధికార వర్గాలు వెల్లడించాయి.

సి. నారాయణరెడ్డి అభినందన సభ

హైదరాబాద్, అక్టోబర్ 24

ఇటీవల మలేషియా పర్యటించి వచ్చిన డాక్టర్ సి. నారాయణరెడ్డి గౌరవార్థం ఈ నెల 26వ తేదీ సాయంత్రం 5 నుండి సాయంత్రం ఉస్మానియా యూనివర్శిటీలోని రీజనల్ రీసెర్చి లాబొరేటరీస్ ఆడిటోరియంలో అభినందన సమావేశం జరుగుతుంది. పర్యాటక శాఖ మంత్రి డాక్టర్ సి.హెచ్. దేవానందరావు ఈ అభినందన సభకు అధ్యక్షత వహిస్తారు. ఆర్.ఎల్. శాస్త్రి డైరెక్టర్-డాక్టర్ జి. ఎస్. సిద్ధు, ఉస్మానియా విశ్వవిద్యాలయం అర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి. రామిరెడ్డి ఈ కార్యక్రమానికి హాజరౌతారు.

వెనుకబాటుతనానికి ఆర్థిక దుస్థితే ప్రాతిపదిక కావాలని ఫ్రాంక్ ఆంథోనీ సూచన

న్యూఢిల్లీ, అక్టోబర్ 24 (సమాచార్)

వెనుకబడినతనాన్ని ఆర్థిక పరిస్థితి అనే కొలమానంతోనే కొలవాలిగాని, కుల సంఘాలు కొనమానంతో కొలవగూడదని అఖిలభారత ఆంగ్లో ఇండియన్ సంఘం అధ్యక్షులు శ్రీ ఫ్రాంక్ ఆంథోనీ నేడు ఇక్కడ సూచించారు.

నిన్న, నేడు జరిగిన ఈ సంఘం శతవత్సరోత్సవ సమాప్తోత్సవంలో శ్రీ ఆంథోనీ ప్రసంగిస్తూ పైన పేర్కొన్న సూచన చేశారు.

ఆంగ్లో ఇండియన్ సమాజం వెనుకబడి వున్నదనే సూచనను ఆంగ్లో ఇండియన్‌లు నిరాకరించడాన్ని ఆయన ప్రశంసిస్తూ, "దురదృష్టవశాత్తు, వెనుకబడిన వర్గమనే బ్యాండు వ్యాగన్లు ఎక్కడం ఇప్పుడొక రాజకీయపు ఎత్తుగడగా పరిణమించింది. కొన్ని తెగలకు వెనుకబడిన తెగలంటూ రాష్ట్ర ప్రభుత్వం ప్రాధాన్యమిచ్చి, వారికి సౌకర్యాలు కలిగించి ప్రోత్సహించడంవల్ల ఈపరిస్థితి ఏర్పడింది. నిజానికి ఇదిపెక్కు విధాలుగా మతప్రసక్తి రహితత్వ సిద్ధాంతానికి వికాసమేకాక, అందరికీ సమానావకాశాలనే సిద్ధాంతాన్ని కూడా త్రోసిరాజనడం ప్రతి సంఘంలో జరిగినవర్గాలు వుండనే వుంటాయి. కనుక వెనుకబడిన తనాన్ని సమాజపరంగా కొలమానంతోగాక ఆర్థికస్థితి కొలమానంతో కొలవడం ఎప్పుడో జరుగవలసింది" అని ఆయన అన్నారు.

అల్పసంఖ్యాకులవల్ల న్యాయంగా ప్రవర్తించాలనే మూలవిధానం అనుసరిస్తున్నందుకు కాంగ్రెస్ పార్టీని ఆయన అభినందించారు. ఆయన ఇంకా ఇలా అన్నారు:-

"మహాత్మాగాంధీ జవహర్‌లాల్‌నెహ్రూ ప్రస్తుతం ఇందిరా గాంధీ మతప్రసక్తిరహితత్వాన్ని వ్యక్తంగా అనుసరించడంలో విఫలమయ్యారు. కనుకనే మన కష్టాలు ఎలా వున్నా, కొన్ని ప్రాంతాలలో అన్యాయాలు ఏలా జరుగుతున్నా, కాంగ్రెస్ మతప్రసక్తి రహితత్వమనే నిబంధనను గట్టిగా అనుసరించడంవల్ల, అల్పసంఖ్యాకులవల్ల సౌహార్దము, వారి జీవనవిధానంవల్ల, వారి ప్రాథమిక హక్కులవల్ల కొంత సమ్యక్ దృష్టి చూపుతున్నదని అల్ప సంఖ్యాకులు గ్రహిస్తున్నారు."

శ్రీ ఆంథోనీ తమ సంఘం గురించి వివరిస్తూ, వంద సంవత్సరాలు పూర్తిచేసుకున్న ఆంగ్లోఇండియన్ సంఘం ఆంగ్లో ఇండియన్ సమాజానికి సంబంధించిన వివిధ విషయాలలో ప్రతీకగా నిలబడిందని అంతేకాక తమ సమాజం విధానానికి సంకేతంగాను వుందని అన్నారు. ఆంగ్లో ఇండియన్ సమాజానికి పరిగణన, దాని సంక్షేమంఅంతా ఆంగ్లో ఇండియన్ సంఘం కృషి, విజయాల ప్రాధాన్యతవల్లేనని, ఈ సంఘంద్వారా పరిగణన లభించడంవల్లనే ఆంగ్లోఇండియన్ సమాజం, తన శక్తికి, సంఖ్యకు మించిన, గర్వించదగిన సేవను దేశానికి ముఖ్యంగా క్లిష్టపరిస్థితులలో చేయగలిగిందని ఆయన అన్నారు.

"కార్గిల్ యుద్ధంలో వైడిల్ విమాన బోధకులకు వచ్చిన అవార్డులలో సగానికి పైగా ఆంగ్లో ఇండియన్లకు వచ్చాయి. 1965లో పాకిస్తాన్‌తో జరిగిన యుద్ధంలో అధిక సంఖ్యాకమైన అవార్డులు భారత సైన్యంలోని ఆంగ్లో ఇండియన్ అధికారులకు సైనికులకు, మహిళలకు వచ్చాయి. 1971 యుద్ధంలో కనీసం 50 మంది ఆంగ్లో ఇండియన్ సైనికాధికారులకు శౌర్య సాహసాలకు లభించే అవార్డులు వచ్చాయి. క్రీడలలో, ముఖ్యంగా హాకీలో వారి సేవ గణనీయమయింది. ఇక విద్యారంగంలో, ముఖ్యంగా స్కూలుబడులలో మన సమాజం సేవ అద్వితీయమైంది. ఆంగ్లో ఇండియన్ స్కూళ్లు విద్యావ్యవస్థలో ఒక భాగమై, ప్రత్యేక వ్యక్తిత్వాన్ని పొందాయి. ముఖ్యంగా ఆర్థిక కారణాలవల్ల సంఘంలోని పలువురు పలసపోయారు. ఇప్పుడున్న అతికొద్దిగామాత్రమే భారతదేశంలో వున్నారు. అయినా, ఆంగ్లో ఇండియనులు, తమ సంఘం జాతీయసమైక్యతకు, కలిగిన అవసర అధికారాలతో రాజ్యాంగ రచనకు సంఘాన్ని ఏర్పరచే అధికారం ప్రజలకే గల దని శ్రీ అశోక్ మెహతా స్పష్టం చేశారు.

ప్రభుత్వం సంగతి అలా ఉంచి, పార్లమెంటుగాని మరేవ్యక్తిగాని ప్రజలకు గల ఈ అధికారాన్ని స్వాధీనం చేసుకోవడానికి వీల్లేదని ఆయన అన్నారు.

మంత్రి కేశవులు జగిత్యాల లైబ్రరీ సందర్శన

జగిత్యాల, అక్టోబర్ 24

కరీంనగరం జిల్లా గ్రంథాలయ సంస్థ ఆధ్వర్యంలో జగిత్యాల కళాగ్రంథాలయమును చేనేతశాఖ మంత్రి శ్రీ కె. వి. కేశవులు గతగురువారం సందర్శించారు. జిల్లా గ్రంథాలయ చైర్మన్ శ్రీ వి. వెంకటరామారావు, గ్రంథపాలకుడు శ్రీ జి. రాజమనోహర్ మంత్రికి స్వాగతం చెప్పారు. కళా గ్రంథాలయ నిర్వహణకు జగిత్యాల లాంటి పట్టణంలో నిర్వహించవలసిన స్థాయిలో భవనసౌకర్యం లేనందున పాఠకుల అవసరము తీరుటలేదని, పురపాలక సంఘ అధీనంలోగల భూమిని ఇచ్చిన భవన నిర్మాణము చేయవచ్చునని తెలుపుతూ, గ్రంథాలయ నిర్వహణలోని సాధకబాధకములను వివరించారు. భవన నిర్మాణం కొరకు తగిన వసతిగల భూమిని ఇప్పించుటకు కృషిచేసి సహకరించవలసిన మంత్రి కేశవులు హామీ ఇచ్చారు. గ్రంథాలయములోగల పుస్తకములను, పత్రికలను పరిశీలించి, ఇతరు వసతులను మంత్రి వివరముగా పరిశీలించారు.

మిలిటరీ ఇంజనీర్ సర్వీసులు

సికింద్రాబాద్‌లో సైనిక పురి, వాయుపురి, బోలారం, మొహబ్‌పూర్ హైగ్రౌండ్స్ ఆర్మీ, లేక్‌లోని భవనాలకు తెలుపు/కలర్‌వాషింగ్, పెయింటింగ్స్ మొదలగు(1) పీరియాడికల్ సర్వీసులకు కాంట్రాక్టర్ల నుండి, గారిజన్ ఇంజనీర్, మడ్‌పార్టు, సికింద్రాబాద్-500003 వారు 30-10-76 తేదీ వరకు దరఖాస్తులు కోరుచున్నారు. అంచనా విలువ: 1.60 లక్షలు ధరావతు రు: 3000/- (2) సికింద్రాబాద్ హాకింపేటలో రోడ్లు రిపేరు, కాంక్రీట్ పేవ్‌మెంట్ల జాయింట్లు చేయుట. అంచనా విలువ రు: 1.57 లక్షలు ధరావతు: రు: 7850/-

వివరాలకు 18-10-76వ తేదీ

ఇండియన్ గ్రేడ్ జర్నల్

మూడండి

DAVP: 683 (820).76

Indian Airlines

హైదరాబాద్

స్క్రాప్‌వేలం అమ్మకం

మేనేజర్-స్టోర్స్ అండ్ పర్చేజ్, ఇండియన్ ఎయిర్‌లైన్స్, హైదరాబాద్ ఎయిర్‌పోర్ట్, హైదరాబాద్-500019 వారు తమవద్ద "యథాస్థితి వస్తువు" పైన దిగువతెల్పిన వస్తువులను 1976 అక్టోబర్ 28వ తేదీ గురువారం రోజు ఉదయం 10-30కు జనరల్ వేలంలో అమ్మెదరు ఆప్రోమెయిన్ పీల్ అండ్ నోనపీల్ పైప్లు, రాడియమ్ నికిల్ బ్యాటరీ సెల్స్, లెడ్‌ఎసిడ్ బ్యాటరీలు, కేబిన్ మాల్ట్ క్లీనింగ్ అండ్ కీడింగ్ మిషన్లు పెయింట్స్ అండ్ థిన్నర్స్, వుడెన్‌పర్నిచర్, ఉపయోగించిన హైడ్రాలిక్ ఆయిల్, బాక్సీపాలు, డ్రమ్ములు, ఇన్సులేటింగ్వులు, సీసాలు ఆఫీసుపారికెట్లు, వార్తాపత్రికలు.

వేలంలో పాల్గొనుటకు ఒక్కొక్కటి రు. 100/- రొక్కం (వాపసుయివ్వబడును) పాట అయిపోయిన వెంటనే పాటమొత్తంలో 50 శాతం రొక్కం చెల్లించాలి. లాట్లను 27-10-76 తేదీన ఉ. 10 నుండి సా.16 గంటల వరకు తనిఖీ చేసుకోవచ్చును. అమ్మకం నియమనిబంధనలు దిగువ తెల్పిన వారి కార్యాలయం నుండి పొందవచ్చును.

మేనేజర్, స్టోర్స్ అండ్ పర్చేజ్

"శ్రీవేమనయోగి" నాటకం

హైదరాబాద్, అక్టోబర్ 24

శ్రీ రామభక్త కళాసమితి దశమ వార్షికోత్సవ సందర్భంగా కళా విభావరి, కూచిపుడి నృత్యం, శ్రీ పంచవాదం రవీంద్ర "శ్రీ వేమనయోగి" నాటకం రవీంద్రభారతిలో ఆదివారం ఉదయం ప్రదర్శించారు. కులమతాలను వ్యతిరేకించి మానవతా వాదానికి పునాదివేసిన వ్యక్తి యోగి వేమనగా ఈ నాటకంలో రచయిత చిత్రీకరించారు. పద్యాలు, పాటలు నృత్యాలతో నాటకం వెనుకటి పౌరాణిక నాటకాల ఉన్నత ప్రమాణాలను కలిగి అద్యంతం రసవంతంగా నడిచింది. ఇంచుమించు నటీనటులందరూ చక్కగా పాడగలిగినవారే. ఆతడులో వేమనపాత్రధారి శ్రీ జి.ఎస్.ఎన్. శాస్త్రి, దేవదాసి పాచురి పాత్రధారిణి నాట్యమయూరి శ్రీమతి ఆర్. విజయ ఆగ్రాంబాలాలనికిపాత్రులు. అయితే రంగస్థలం పైన ఇటూ అటూ తిరుగుతూ లేక నృత్యం చేస్తూపాడటంలో అప్పుడు అప్పుడు కాస్త బృందంతోపొంతనం తప్పరలేదు. నాటకానికి విచ్చేసిన పెద్దలలో ఒకరైన ఆంధ్రప్రదేశ్ సంగీతనాటక అకాడమీ అధ్యక్షులు శ్రీ కె.వి

నేడే అడ్వాన్స్ బుకింగ్ ప్రారంభం!

మ్యాట్నీ: 12 నుండి 3, 4 నుండి 6 గంటలకు
సంగీత: 11 నుండి 1 గంట, 4_30, నుండి 6 గంటలకు
ఆశా స్కైలైన్: 11 నుండి 1 గంట, 4 నుండి 6 గంటలకు

29_10_76 శుక్రవారం గొప్ప విడుదల!

కాజోల్ ఎంట్రప్రైజెస్

హీరా ఫేరి

(ఈస్ట్‌మన్‌కలర్)

నిర్మాత: ప్రకాష్ మెహరా

సంగీతం కళ్యాణ్‌జీ ఆనంద్‌జీ

హీరోలు అమితాబ్ బచన్, వినోద్‌ఖన్నా

నూతన నటులు ఎండిత్, శ్రీరామ్ లాగూ, టున్‌టున్, పద్మాఖన్నా

జమ్‌రుద్ స్కైలైన్ ఆశా సంగీత్_70 ఎం.ఎం

30వ తేదీ నుండి 31వ తేదీ వరకు రోజూ 4 ఆటలు: 12_00, 3_15, 6_30, 9_30

ఎన్. ఎస్. పిలింస్ రిలీజ్

విజయవంతమైన 8వ సంయుక్త వారం

రోజూ 3 ఆటలు: 2_30, 6_15, 9_30.

ప్రభాత్ హైదరాబాద్ — అంజలి సికింద్రాబాద్ — దుర్గాకళామందిర్ వరంగల్

సుందర్ ఖమ్మం — రాధాకృష్ణ మహబూబ్‌నగర్

అడ్వాన్స్ బుకింగ్: అన్ని థియేటర్లలోనూ రోజూ ఉ॥ 11 నుండి 1 మరియు 4 నుండి 6 వరకు పైతరగతులకు కలదు.

విజయవంతమైన 7వ సంయుక్త వారం

మేకర్ ప్రొడక్షన్స్

సుప్రభాతం

కథ, స్క్రీన్‌ప్లే, దర్శకత్వం కె.యస్.ప్రకాశరావు — బిత్తిత్ కె.కృష్ణమోహనరావు

శాంతి—ఎయిర్‌కూల్డ్. హైదరాబాద్ — రాజేశ్వర్—సికింద్రాబాద్

రోజూ 3 ఆటలు: 2_30, 6_15, 9_30

హనుమాన్—మహబూబ్‌నగర్

—శ్రీ నేషనల్ ఆర్ట్ పిక్చర్స్ రిలీజ్

నేడే చూడండి! — నేడే చూడండి!

రోజూ 3 ఆటలు: 2_30, 6_15, 9_30

మంజీరోద్ధరణపట్టాడు

సుదర్శన్—70 ఎం.ఎం. (ఎయిర్‌కూల్డ్ హైదరాబాద్) — మీరా (ఎయిర్‌కూల్డ్, హైదరాబాద్) — చిత్రాణి (సికింద్రాబాద్)

కాకతీయ—(వరంగల్) — అంబే—(ఖమ్మం)

అడ్వాన్స్ బుకింగ్:_ అన్నిథియేటర్లలోనూ రోజూ ఉ. 11 నుండి మ॥ 1 గంట వరకు సా॥ 4 నుండి 6 గంటల వరకు పైతరగతులకు కలదు.

నేడే చూడండి — నేడే చూడండి

రోజూ 3 ఆటలు: 2_30, 6_15, 9_30



సంగం — రీగల్ — పారడైజ్

ఎయిర్‌కూల్డ్ హైదరాబాదు — ఎయిర్‌కూల్డ్, హైదరాబాద్ — సికింద్రాబాద్

రామా_వరంగల్ — అలంకార్_హనుమకొండ — వెంకటలక్ష్మి_ఖమ్మం

(రోజూ ఉదయం ఆటలు మాత్రమే)

అడ్వాన్స్ బుకింగ్:_ అన్నిథియేటర్ల లోనూ రోజూ ఉ॥ 11గంటల నుండి మ॥ 1 గంట వరకు సా॥ 4 గంటల నుండి 6 గంటల వరకు పైతరగతులకు కలదు.

బుధవారం

25, 26, 27, 28 తేదీలలో
రోజూ ఉదయం 11_15 గంటలకు

ఉక్కుపిడుగు

కా. కాంతారావు, రాజశ్రీ, విజయలలిత, రాజబాబు.

ఆఖరి 4 రోజులు

సకుటుంబ సమేతంగా చూడవలసిన చిత్రం

రాజ్యలక్ష్మి ప్రొడక్షన్స్

రక్తసంబంధం

రామారావు, సావిత్రి, కాంతారావు, రేలంగి

సాగర్—హైదరాబాదు

3 ఆటలు: 2_30, 6_00, 9_30

నేడు 150వ రోజు

రోజూ 3 ఆటలు: 2_30, 6_15, 9_30

జగత్—హైదరాబాద్

నోబుల్ — నటరాజ్

మల్లేపల్లి — నల్గొండ

వెంకటేశ్వర — సాయిబాబా

సూర్యాపేట — గద్వాల్

15వ సంయుక్త వారం

రోజూ 3 ఆటలు: 2_30, 6_15, 9_30

అప్సర — కామాక్షి

లాల్‌దర్వాజ — లక్డికాపూల్

రామాటాకీస్

కొత్తగూడెం

నేడే చూడండి

రోజూ 3 ఆటలు 2_30, 6_15, 9_30

K. బాలచందర్ A

మన్మథలీల



బాలాజీ — అమర్

ముషీరాబాద్ — చిలకలగూడ

విజయవంతమైన 6వ సంయుక్త వారం

కమల్ — అలంకార్

హైదరాబాద్ — సికింద్రాబాద్

రోజూ 3 ఆటలు: 2_30, 6_30, 9_30

రాజరాజేశ్వరి — భారత్

వరంగల్ — కరీంనగర్

వెంకటేశ్వర_మిర్యాలగూడ

— శ్రీ గాయత్రీ పిలింస్ రిలీజ్

పరపతి ఆంక్షల సడలింపు ప్రసక్తిలేదని ప్రణబ్ ప్రకటన

కలకత్తా, అక్టోబర్ 24 (సమాచార్)

పరపతి ఆంక్షలపై ఇకముందు ఎలాంటి సడలింపును అనుమతించరాదని ప్రభుత్వం నిర్ణయించినట్లు కేంద్రరెవెన్యూ, బ్యాంకింగ్ మంత్రి శ్రీ ప్రణబ్ కుమార్ ముఖర్జీ నిన్న ఇక్కడ చెప్పారు.

కలకత్తా విమానాశ్రయంలో సమాచార్ విలేకరితో మాట్లాడుతూ, తగ్గుముఖం పట్టిన ధరల స్థాయిని స్థిరీకరించడానికి ప్రభుత్వం సకల చర్యలను తీసుకుంటున్నట్లు శ్రీ ముఖర్జీ చెప్పారు. సరకుల లోకు ధరల సూచిక పాయింట్ ఏడు శాతం తగ్గినట్లు కూడా మంత్రి తెలియజేశారు.

ధరల స్థాయిని స్థిరీకరించడానికి ద్రవ్య సరఫరాను తగ్గించినట్లు ఆక్రమ నిల్వను వెలికి తీసే కార్యక్రమాన్ని ఉధృతం చేసినట్టు, ఆర్థిక నేరస్తులను కఠినంగా శిక్షిస్తున్నట్టు శ్రీ ముఖర్జీ వివరించారు.

ఎగుమతులు, ఉత్పత్తిలో పెరుగుదలను సూచించినట్టు, ధర స్థాయి స్థిరీకరణ ప్రారంభమైనట్లు మంత్రి తెలియజేశారు.

బోధన్ బ్లాక్ కాంగ్రెస్ కమిటీ పునర్నిర్మాణం

(ఆంధ్రభూమి విలేకరి)

నిజామాబాద్, అక్టోబర్ 24

కాసనసభ్యులు శ్రీ ఎం. నారాయణరెడ్డితో సం ప్రతించిన అనంతరం పి. సి. బోధన్ బ్లాక్ కాంగ్రెస్ కమిటీని, పట్టణ కాంగ్రెస్ కమిటీని ఈ క్రింది కార్యవర్గంతో పునర్నిర్మించినట్టు తెలుస్తున్నది.

బ్లాక్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు శ్రీ ఎ. నరేంద్రరెడ్డి, ఉపాధ్యక్షులు శ్రీ ఎస్. బాపురావు దూపల్లి, డాక్టర్ యోగిరాజ్, శ్రీ బోటు పటేల్ కందుకుర్తి, కార్యదర్శులు శ్రీ రఘుపతిరెడ్డి, శ్రీ అశన్న అంబం, శ్రీ నరసాగౌడ్ దూపల్లి, శ్రీ ఇర్వంతరావు హంగర్గా, అర్బన్‌జైజింగ్ కార్యదర్శులు శ్రీ ఆకుల గంగాధర్ అలిసాగర్, శ్రీ రాజేశ్వర గౌడ్ చింతకుంటా, కోశాధికారి శ్రీ సత్యా గౌడ్ ఎత్తోండ వీరుకాక 35 మంది కార్యవర్గ సభ్యులున్నారు.

బోధన్ పట్టణ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు శ్రీ శ్రీపతిరావు, ఉపాధ్యక్షులు శ్రీయుతులు అజీజ్ సాహెల్, లక్ష్మణరావు మక్తదార్, మాణిక్యరాంరెడ్డి ప్రధాన కార్యదర్శులు డాక్టర్ యోగిరాజ్, శ్రీ బి. కోటిరెడ్డి, శ్రీ పిద్దాపురం సాయన్న అర్బన్ జైజింగ్ కార్యదర్శులు శ్రీ హోగిరావు శ్రీ రాంరెడ్డి శ్రీ వల్లభం వీరుకాక 28 మంది కార్యవర్గ సభ్యులు కూడా ఉన్నారు.

దీపక్

రోజూ ఉదయం 11_15 గంటలకు

'జయం మనదే'

(సరిక్రొత్త కాపీ)

ఎన్.టి.ఆర్, ఆర్.నాగేశ్వరరావు, అంజలి రేలంగి.

ప్రభాత్

రోజూ ఉదయం 11-30 గంటలకు

ఉండమ్మా బొట్టుపెడతా

జమున, కృష్ణ, ప్రభాకర్‌రెడ్డి.

సంగం

25, 26, 27, 28 తేదీలలో
రోజూ ఉదయం 11_15 గంటలకు

ప్రతిజ్ఞాపాలన

కా. కాంతారావు, రాజశ్రీ.

మీరా

25, 26, 27, 28 తేదీలు
ఉదయం 11_15 గం॥

తోడు నీడ

కా. ఎన్. టి. రామారావు, ఎన్. వి. రంగారావు, భానుమతి, జమున.

శాంతి

రోజూ ఉదయం 11_30 గంటలకు

విజయవారి

అప్పుచేసి పప్పుకూడు

కా. ఎన్. టి. రామారావు, సావిత్రి, జమున. రేలంగి. గిరిజ. ఆర్. నాగేశ్వరరావు

సుదర్శన్—70 ఎం. ఎం.

25, 26, 27, 28 తేదీలలో
రోజూ ఉదయం 11_15 గంటలకు

బాలమిత్రులకథ

కా. గుమ్మడి, జగ్గయ్య. జ్యోతిలక్ష్మి, సూర్యకాంతం.

వెంకటేశ

25, 26, 27 28 తేదీలు
ఉదయం 11_15 గంటలకు

మహమ్మద్ బిన్ తుగ్లక్

నాగభూషణం. కృష్ణంరాజు, రాజబాబు. రమాప్రభ.

15వ సంయుక్త వారం!

రోజూ 3 ఆటలు: 2_30, 6_15, 9_30

దీపక్—హైదరాబాదు

నేడే చూడండి

ఎం. ఎన్. సిప్పీ సమర్పించు

ఫకీరా

ఈస్ట్‌మన్‌కలర్

శశికపూర్, శబ్నాఆజ్మీ, అప్రానీ, ఆతుణా ఇరాని, మదన్‌పురి, దాని

దర్శకుడు: సి.పి. దీక్షిత్

సంగీతం: రవీంద్రజైన్

నవరంగ్ — సుధ

ప్రశాంత్ — శోభన

సుదర్శన్—35 ఎం.ఎం — శ్యామ్

రోజూ 3 ఆటలు: 3_30, 6_30, 9_30.

బి. మంజేశ్వరరావు అండ్ రిలీజ్

నేడే చూడండి!

బంగారు మనిషి

శ్రీహరిరావు

సెలక్ట్_బొల్లారం

ఆటలు: 2_30, 6_00, 9_30

రామా — పూర్ణా

బెల్లంపల్లి — కొత్తగూడెం

ఆఖరు 4 రోజులు

నటరత్న-పద్మశ్రీ N.T.రామారావు నటించిన

శ్రీదేవి ప్రొడక్షన్స్

పరమానందయ్య శిష్యులకథ

నూతన కాపీతో

దర్శకత్వం సి.పుల్లయ్య — సంగీతం ఘంటసాల. — పూర్ణా కలర్

(సరిక్రొత్త కాపీ)

బసంత్—హైదరాబాదు

2_30, 6_30, 9_30

పద్మావతి తురగ

విజయవంతమైన 12వ సంయుక్త వారం

రోజూ 3 ఆటలు: 2_30 6_15. 9_30

వెంకటేశ — అజంతా — నవీన్ — నటరాజ్

ఎయిర్‌కూల్డ్, హైదరాబాదు — సికింద్రాబాదు — కరంగల్ — మిర్యాలగూడ

అశోక్ — వెంకటేశ్వర — రాఘవమహల్ — భారత్

నిజామాబాద్ — కరీంనగర్ — ఖమ్మం — మహబూబ్‌నగర్

అడ్వాన్సు బుకింగ్:_ అన్ని థియేటర్లలోను రోజూ ఉ. 11 నుండి 1 మరియు 4 నుండి 6 వరకు పైతరగతులకు కలదు.

భారత-నేపాల్ విమాన సర్వీసులపై కొత్త ఒప్పందం

న్యూఢిల్లీ, అక్టోబరు 24

భారత, నేపాల్ దేశాలు 1964 వ సంవత్సరంలో విమాన సర్వీసుకు సంబంధించి కుదుర్చుకున్న ఒప్పందానికి కొన్ని మార్పులు చేస్తూ మొన్న ఇక్కడ రెండు దేశాలవారు లాంఛనంగా పత్రాలపై సంతకాలు చేశారు.

భారత దేశం వురవున్న పౌర, విమాన యానశాఖ కార్యదర్శి శ్రీ యస్.కె. ముఖర్జీ నేపాలు దేశం తరపున మన దేశంలోని ఆదేశపు రాయబారి శ్రీ కె. బి. మల్ల ఈ పత్రాలపై సంతకాలు చేశారు.

కొత్త పద్ధతి ప్రకారం, నేపాల్ విమాన సంస్థ ఢిల్లీ.పాట్నా, కలకత్తాలకే కాకుండా వారణాసికి కూడా తమ విమాన సర్వీసును నడపవచ్చు.

తప్పుడు తూకాలతో సరకులు అమ్మే వంద్గురికి జుర్మానా

హైదరాబాద్, అక్టోబర్ 24

తూనికలు, కొలతలశాఖ సిబ్బంది, క్రిందటినెలలో, రాష్ట్రవ్యాప్తంగా దాడులు జరిపి, తప్పుడుకొలతలు, తూనికలు ఉపయోగిస్తున్న 716 మంది వర్తకులను పరిక్రమలవారిపై కేసులు నమోదు చేశారు. కాంపౌండింగ్ ఫీజుక్రింద వారివద్దనుంచి రూ. 49,285 వసూలుచేశారు. కోర్టులు విధించిన జుర్మానాలక్రింద రూ. 4,065 వసూలుచేశారు. బీబీ బజారుకు చెందిన అబ్దుల్ అజీజ్‌కు రూ. 450 కిరాణ వర్తకుడు టీ. నాగభూషణంకు రూ. 450, ఆదిలాబాద్‌కుచెందిన మూనెవ్యాపారి బి. యాదయ్యకు రూ. 250లూ 5వ మున్సిఫ్ మెజిస్ట్రేట్ జుర్మానాలు విధించారు.

ఆచార్య నాగార్జున నాటక ప్రదర్శన

హైదరాబాద్, అక్టోబర్ 24

సిద్ధార్థ సంఘం బోయినపల్లి వారి సౌజన్యంతో ధర్మచక్ర పరివర్తన ఉత్సవం సందర్భంగానటీ నట సమాజ్. హైదరాబాద్ వారు సుప్రసిద్ధ చారిత్రక నాటకం 'ఆచార్య నాగార్జున' అక్టోబరు 15 వ తేదీన రవీంద్ర భారతిలో ప్రదర్శించారు. శ్రీ నర్వేనల్లి పెంటయ్య రచించిన ఈనాటకం ముద్రణ ప్రతిని. ఈ సందర్భంలో రాష్ట్రగవర్నరు శ్రీ ఆర్. డి. భండారే ఆవిష్కరించారు.

ఈ నాటకాన్ని నటీనట సమాజ్ దర్శకత్వంలో పి. విశ్వనాథం నిర్వహించారు.

యజ్ఞశ్రీ శాతకర్ణి ఆహ్వానంపై ఆంధ్ర సామ్రాజ్యాన్ని చేరిన ఆచార్యనాగార్జునుడు రాజు వ్యాధిని కుదిర్చి, రసాయన పరిశోధనల ద్వారా రాళ్లను బంగారంగామార్చి రాజుగారిని మెప్పించారు. కృష్ణాతీరాన గొప్పబౌద్ధరామాన్ని, వైద్య విద్యా నిలయాలను నెలకొల్పి సాంఘికసేవ చేసిన సంఘటనలన్నీ ఈ నాటకంలో చొప్పించబడ్డాయి. ఆనాటి నాగార్జునలోయల్లో బౌద్ధమతం సాధించిన ప్రాభవంనాటకరంగంపై చక్కగా సాక్షాత్కరింపజేశారు.

శ్రీ ఆర్.పి. నరసింహంనాగార్జునపాత్ర చక్కని నాటకశైలంతో నిర్వహించారు. రాజగురువుగా ఎన్. చంద్రశేఖర్ యజ్ఞశ్రీ శాతకర్ణిగా యం.ఎస్.ఎస్.రాజువారి పాత్రకు ఔచిత్యం పోషించారు. నాగిని పాత్ర నటించిన కు మా రి యస్. ఆర్. జయప్రద నాట్యాలు చక్కగా చేసింది. ఎ.వి.ఆర్. కూ ఆర్. ఇ. యల్. సాయిరాం, వెంకటేశ్వరరావు, నాగభూషణం, యస్.ఆర్. చల్లా, రామకృష్ణయ్య మొదలగువారు వారి పాత్రలను చక్కగా నటించారు. పి. శేషగిరిరావు సంగీత దర్శకత్వం, శ్రీమతి శోభారాణి సంగీతం నాటకాన్ని మరింత రక్తికట్టించాయి. రంగాలంకరణ ప్రేక్షకుల సాక్షాత్కరించింది నటులు నాకీర్యదించిన పురపాలకశాఖామాత్యులు శ్రీ చల్లా సుబ్బారాయుడు నాటకాన్ని ప్రారంభించారు.

అక్టోబరు 29వ తేదీ శుక్రవారం బ్రహ్మాండమైన విడుదల! ఉదయం ఆటతో ప్రారంభం!

29వ తేదీ శుక్రవారం నుండి 31వ తేదీ ఆదివారం వరకు రోజూ 4 ఆటలు: ఉదయం 11_15, 2_30, 6_15, 9_30



సుదర్శన్ 35 ఎం. ఎం. — శ్యామ్ — శోభన — రాజేశ్వర్

ఎయిర్‌కూల్డ్, హైదరాబాదు — హైదరాబాదు — బాలానగర్ — సికింద్రాబాదు

వినోద్ ఖమ్మం — కృష్ణకళామందిర్ వరంగల్ — భవాని భాజీపేట — శ్రీనివాసపిక్చర్‌ప్యాలెస్ మిర్యాలగూడ — బాలకృష్ణ కరీంనగర్

అడ్వాన్స్‌బుకింగ్: 27వ తేదీ బుధవారం అన్ని థియేటర్లలోనూ రోజు ఉ॥ 11 గంటల నుండి మ॥ 1 గంట వరకు. సా॥ 4 గంటల నుండి 6 గంటల వరకు పైతరగతులకు కలదు.

Printed by K. R. Pattabhiram, B.A., for the Proprietors of The Deccan Chronicle Press, 36, Sarojini Devi Road, Secunderabad. Managing Editor and Publisher K. R. Nandagopal, L.M.E. Editor: Gora Sastry.